VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందాదారులు

	ఏజంటుద్వారా / పోస్టుద్వారా
నెలకు	రు. 4-70 / 5-00
3 నెలలకు	14-00 / 15-00
6 నెలలకు	28-20 / 30-00
సంవత్సరమునకు	56-40 / 60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు

సంపుటి 21 సంచిక 315 | విజయవాడ 12-2-72 శనివారం | 6 పేజీలు 15 పై.

ఖుల్నా జిల్లాలో 1200 మంది పాక్ విద్రోహుల అరెస్టు

ఖుల్నా, ఫిబ్రవరి 11

గురువారం రోజల్లో ఖుల్నా జిల్లాలో 200 మంది రజాకార్లను, మరో 1000 మంది పాక్ విద్రోహులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా 1300 రైఫిళ్ళు, మరికొంత మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకొన్నారు.

వియత్నాం సమస్యపై నిక్సన్ మొండివైఖరి

వచ్చే గురువారంనాడు పెకింగ్ పర్యటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 11

తన ఉద్దేశ్యం ప్రకారం ఉత్తర వియత్నాం సంప్రతింపులను 'చిత్తశుద్ధితో' జరపడానికి అంగీకరించనంత వరకు వియత్నాం శాంతి చర్చలలో తమ వైపు నుంచి మినహాయింపు లిచ్చే సమస్య లేదని అమెరికా అధ్యక్షులు నిక్సన్ నిన్న యిక్కడ మొండి వైఖరిని వ్యక్తం చేశారు.

ఆ ప్రకటితమైన ఎత్తిక గోష్ఠిలో 46 నిముషాలపాటు ఆయన ప్రసంగించాడు.

వచ్చే గురువారంనాడు చైనాకు తాను బయలుదేరి వెళతానని ఆయన తెలిపాడు.

చైనా నాయకులతో తాను జరిపే చర్చలు ఒక ప్రత్యేక సమస్యపైనగాక వివిధ అంశాలపై చర్చలుగా ఉంటాయని ఆయన అన్నాడు.

అన చైనా వ్యాఖ్యలలో ఉభయ దేశాల వాయిదులు నిర్దిష్ట సమస్యపైన సంయుక్త ప్రకటనను విడుదలచేస్తారని ఆయన తెలిపాడు.

అమెరికా, చైనా సంబంధాలలో తన పర్యటన నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని ఆయన చెప్పాడు.

చైనా నాయకుల సమాచారం

చైనా నాయకులనుగురించి సమాచారాన్ని ఫ్రెంచు మాజీ సాంస్కృతిక మంత్రి అండ్రే మాల్‌రాక్స్ నుంచి వచ్చే సోమవారం నాడు తాను పొందనున్నానని నిక్సన్ తెలిపాడు.

ఆ రోజున వైట్‌హౌస్‌లో మాల్‌రాక్స్‌కు నిక్సన్ విందు చేస్తాడు. ఆ విందులో విదేశాంగ మంత్రి విలియం రోజర్స్ భారతీయ భద్రతా సలహాదారుడు హెన్రీ కిసింగర్ ఇంకా అనేకమంది నాయకులు పాల్గొంటారు.

రహస్య పత్రాలు

అమెరికా రహస్య పత్రాలను పాత్రికేయులు డాన్ అండర్సన్‌కు ఎవరు అందించినదీ యింకా కనుగొనలేదని నిక్సన్ తెలిపాడు.

ప్రభుత్వంవద్ద సాక్ష్యధారాలున్నాయి. అయితే ఈ సమయంలో కోర్టులో కేసు పెట్టదగినంత సమాచారంలేదని ఆయన అన్నాడు.

అగినంత సమాచారం లభ్యమైతే కేసులు పెడతామని ఆయన చెప్పాడు.

నిక్సన్ కార్యక్రమం

ఫిబ్రవరి 17 వ తేదీ భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 8.30 గంటలకు అమెరికాలో బయలు దేరి హవాయ్ వెళ్ళి అక్కడ ఆ రాత్రి శుక్రవారం వరకుండా గడుపుతారు.

అక్కడ నుంచి శనివారం నాడు బయలు దేరి గుయమ్ వెళతారు. ఫిబ్రవరి 21 వ తేదీ భారతీయ కాలమానం ప్రకారం 8.30 గంటలకు పెకింగ్ చేరుకుంటారు.

భారత్‌తో ప్రత్యక్ష సంబంధాలు

పాకిస్తాన్ ప్రతిక విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

భారత్‌తో పాకిస్తాన్ ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటుచేసుకోవాలని కరాచీ దినపత్రిక డాన్ కోరింది.

ప్రముఖ రాజకీయ వ్యాఖ్యాత ఎన్. ఆర్. గౌరి డాన్ పత్రికలో రాసిన వ్యాసంలో పైవిధంగా విజ్ఞప్తిచేశారు.

ఉపఖండంలోని మూడు (భారత్, బంగ్లాదేశ్, పాక్) దేశాలతో కాన్ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్న అభిప్రాయంవల్ల అధ్యక్షుడు భుట్టో విముఖంగా ఉన్నాడు. అతడు కాన్ఫెడరేషన్ లేకుండానే, ఆ మూడు దేశాలు ఆర్థిక సాంస్కృతిక రంగాలలో పరస్పరం సహకరించుకో వచ్చునని ఆయన తమ వ్యాసంలో పేర్కొన్నాడు.

బంగ్లాదేశ్ వాస్తవం

"బంగ్లాదేశ్ ఉనికి వాస్తవమైనది. పశ్చిమ పాకిస్తాన్‌లో రాజకీయ వాతావరణం అల్లకల్లోలంగా ఉన్నది. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైపోయింది. ప్రజలు విశాల విస్తృతాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వర్తమానం అంధకారమయంగావుంది. భవిష్యత్తు కూడా ఏ మాత్రం ఆశాజనకంగా లేదు" అని ఆ రాజకీయ వ్యాఖ్యాత రాశాడు.

అంతరంగిక విధానం ప్రాతిపదికపై పాక్ విదేశాంగవిధానాన్ని రూపొందించాలని, పైకి కత్తిని ప్రదర్శించే దుష్ట శక్తులను సమూలంగా తొలగించాలని, సరిహద్దులను పరిరక్షించే బాధ్యతను మాత్రమే సైన్యానికు వదలాలని, దేశ వ్యవహారాలను చూచుకొనే బాధ్యత రాజకీయ పక్షాలకు వదలాలని డాన్ పత్రిక వ్యాఖ్యాత సూచించాడు.

వాస్తవ పరిస్థితులు ప్రాతిపదికపై ఇతర దేశాలతో ముఖ్యంగా అగ్ర దేశాలతో తన సంబంధాలను పాకిస్తాన్ పునఃపరిశీలించుకోవాలని ఆ పత్రిక కోరింది.

పార్టీ కమిటీలు, సభ్యులకు హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపక్షపు కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ పార్టీ కమిటీలకు ముద్దేశించి ఈ దిగువ ప్రకటన చేశారు:

పార్టీ అభ్యర్థులు లేని నియోజకవర్గాలలో వైఖరిని గురించి కొందరు కామ్రేడ్స్ అడుగుతున్నారు. మరికొందరు స్వంత చొరవతో పలానా అభ్యర్థిని బలపర్చుతామని బాగ్దానం చేస్తున్నట్లు రిపోర్టులు మాకు అందాయి. ఆయా నియోజకవర్గాలలో ఎవరిని బలపర్చాలనే విషయం జిల్లా కమిటీలతో సంప్రదించి రాష్ట్ర కార్యవర్గం నిర్ణయిస్తుంది.

అందువల్ల పార్టీ సభ్యులు, పార్టీ కమిటీలు ఆయా నియోజకవర్గాలలో ఏవరిని బలపర్చవలసిందీ తమ అభిప్రాయాన్ని జిల్లాకమిటీలకు నూచించవచ్చును. అంతే గాని, ఎవరుకూడ ఏ అభ్యర్థికి నేరుగా మనం బలపర్చుతామని చెప్పరాదు. ఈ విషయాన్ని పార్టీ సభ్యులు, కమిటీలు గమనించాలని కోరుతున్నాను.

నామినేషన్ల ఉపసంహరణ పూర్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 11

రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా యీ రోజు నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయింది.

వివిధ ప్రాంతాల నుండి యింకా నామినేషన్ల ఉపసంహరణ వార్తలు అందుతూనే వున్నాయి.

టిక్కెట్లురాక ఇండిపెండెంటుగా నామినేషన్లు వేసిన తిడుగురాలు కాంగ్రెసువాదులు టి. పి. యస్. తలపతిరావు, తిరిగడుగు నామినేషన్లు ఉపసంహరించుకోలేదు. వారు ఇండిపెండెంట్లుగానే పోటీ చేస్తున్నారు.

ఇంతవరకు అందిన సమాచారంప్రకారం 28 స్థానాలలో ముఖాముఖి పోటీ, 37 స్థానాలలో ముక్కోణపు పోటీ జరుగుతుంది.

వియత్నాం గెరిల్లాల భారీ దాడులు

సైగాన్, ఫిబ్రవరి 11

దక్షిణవియత్నాం కీలకమైన జాతీయ రహదారిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న జాతీయ విముక్తి దళాలు యీరోజు అమెరికా సైన్యాలపై దాడి చేశాయి. ఈరోడ్డుమార్గంలో నెత్తున్న ప్రభుత్వ అవుట్‌పోస్టును విముక్తి దళాలు చుట్టుముట్టినట్లు యిక్కడకు అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

ఒకచోట జాతీయ రహదారిపై అమెరికా దళాలు ప్రయాణం చేస్తుండగా విముక్తి దళాలు దాడి చేశాయి.

సైగాన్‌కు 40 కిలోమీటర్ల దూరంలో వున్న గ్రామంలోకి గెరిల్లాలు ప్రవేశించారు.

విమానం పతనం

నిన్న రాత్రి దక్షిణ లావోస్ అమెరికా యుద్ధ విమానం కూలి పోయింది.

విమానం కూలి పోయిన కారణాలు తెలియదు.

ఉత్తరవియత్నాంపై దాడులు

అమెరికా యుద్ధ విమానాలు ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను కొనసాగిస్తూనే వున్నాయి.

విజయవాడలో 14 మంది పోటీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 11

విజయవాడపశ్చిమ, తూర్పు నియోజకవర్గాల రెండింటి నుండి ఉపసంహరణ గడువు పూర్తి అయిన అనంతరం మొత్తం 14 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

తూర్పు నియోజకవర్గం నుండి 7 గురు అభ్యర్థులు శ్రీయుతులు బండ్రాల శంకర్, మల్లెల శ్రీరామమూర్తి, ఉదరబాబు వెంకట్రావు, వెల్లంకి సుబ్బారావు, (కమ్యూనిస్టు గడ్డ) దిశోమయూజులు, నూరిశెట్టి కాశీవిశ్వేశ్వరరావు మిగతా ఇద్దరు వెంకటేశ్వరరావులు నామినేషన్లు ఉపసంహరించు కొన్నారు.

పశ్చిమనియోజకవర్గంనుండి 8 గురు శ్రీయుతులు అబ్దుల్ కమాల్‌బాషా, రాదమ్ల ఇంద్రశేఖరరావు, పేక ఏడు, బాపనుందర హనుమంతరావు, బూరాడ కిశోరాపయ్యలు ఉపసంహరించుకున్నారు.

రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు ఉపసంహరణ గడువు అనంతరం ప్రకటించారు.

రాజమండ్రిలో 5 గురు పోటీ

రాజమండ్రి, ఫిబ్రవరి 11

అభ్యర్థుల ఉపసంహరణ అనంతరం యీ క్రింది వారు పోటీ చేస్తున్నారు

రాజమండ్రి (అనర్హ) బిట్రా ప్రభాకర చౌదరి (కమ్యూనిస్టుపార్టీ, ప్రస్తుత శాసన సభ్యుడు) ఇతనుపల్లి భద్రనరావు (కాం) జి. యస్. బాలాజీరావు (మార్క్సిస్టుపార్టీ) మురిగోదావరి రిపబ్లికన్‌పార్టీ) యర్రపెంట శ్రీ రామారావు (ఇండి) బూర్గుపూడి (అనర్హ) కొప్పురావు దుంద్రారావు (కాం) బుద్దవరపు సూర్యనారాయణమూర్తి (పోపరిష్టు) కర్రి పద్మరాజు (ఇండి)

కడియం

(షెడ్యూలు తరగతుల సీట్లు) బత్తిన సుబ్బారావు (కాం) యర్లా బాబూరావు (ఇం) ఏలి సుదాకరరావు (ఇం)

ఏలూరులో అరుగురు పోటీ

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఏలూరు నియోజకవర్గంనుండి ఈ క్రింది అభ్యర్థులు రంగంలోవున్నారు. పూడి వెంకటస్వామి (కమ్యూనిస్టుపార్టీ) మాలే వెంకట నారాయణ (కాంగ్రెసు) రాజనాల సుబ్బారావు, ఏ. వి. రత్నం, ఎ. శ్రీ రాములు వ్యూ రామరావు (అందరూ ఇండిపెండెంట్లు)

చాడేపల్లిగూడెం

ఈరి ఆంజనేయులు (ఇం) కోమారి కనకలక్ష్మి (కాం) ప్రతి మజెమ్మ (ఇం)

చింతలపూడిలో ముఖాముఖి పోటీ

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం టి. ఇమ్మాన్యుయేలు (కాం) డి. కోటేశ్వరరావు (ఇండి) ల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

పోలవరంలో

పోలవరం నియోజకవర్గంలో కూడ కె. రాములు (కాం) పి. బొజ్జదొర (జనసంఘ్) ల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

గోపాలపురంలో అరుగురు పోటీ

గోపాలపురం నియోజకవర్గంలో మొత్తం అరుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఇ. వెంకన్న (రిపబ్లికన్ పార్టీ) గరపాటి ధర్మరాజు (ఇండి) టి. వి. రామపులు (కాం) కె. నీలయ్య (జనసంఘ్) ఏ. ఎన్. మూర్తి (స్వతంత్రపార్టీ) ఎన్. వెంకట్రావు (ఇండి).

పోటీ లేకుండా ఎన్నికైనవారు

హైదరాబాద్, ఫిబ్రవరి 11

నామినేషన్ల ఉపసంహరణ గడువు యీ రోజుతో ముగిసిన తరువాత ఈ క్రింది అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటించారు.

వి. వి. సుబ్బారెడ్డి కోయిలకుంట్ల (కర్నూలు జిల్లా) మద్దూరి సుబ్బారెడ్డి (నందికొట్కూరు కర్నూలు జిల్లా). మండలి వెంకటకృష్ణారావు. (అవనిగడ్డ, కృష్ణాజిల్లా) మారిశెట్టి రాఘవయ్య. హైదరాబాద్ జిల్లా). సోంబాపాలెం (అనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా) మహబూబ్‌నగర్ జిల్లా) డి. మునిస్వామి (కోడుమూరు కర్నూలు జిల్లా) గాదెన్న (ముషీరాబాద్ జిల్లా, సాంబశివరాజు (గజపతినగరం. విశాఖపట్నంజిల్లా(పి. వరహాపెడ్డి (పిర్యల్ ఆదిలాబాద్ జిల్లా) రామకృష్ణపురి (అనపర్తి తూర్పుగోదావరి జిల్లా). రాజమల్లు (పిన్నూరు, అదిలాబాద్ జిల్లా.)

గుంటూరు 2 నియోజకవర్గాల్లో 8 మంది పోటీ

మంగళగిరిలో 8 మంది

గుంటూరు, ఫిబ్రవరి 11

గుంటూరు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో ఉపసంహరణ అనంతరం ఈ క్రింది అభ్యర్థులు పోటీలో వున్నారు.

గుంటూరు - 1

శ్రీ అమీబేగ్ (ఇం). శ్రీ మల్లయ్య లింగం(కమ్యూ). శ్రీ రామనాథరావు తక్కెళ్ళపాడి (జన). శ్రీమతి విజయరామామణి (కాం). శ్రీ యస్.యస్.ఆర్, పంతులు (ఇండి)

మంగళగిరి

శ్రీ కొండా సుబ్బారెడ్డి (సిం). శ్రీ గుజ్జల గంగాధరరెడ్డి (ఇం). శ్రీ దేవిడి రాజశేఖర్ (రిప). శ్రీ తుళ్ళపాటి నాగేశ్వరరావు (కాం) శ్రీ అమ్మిశెట్టి రామకృష్ణ (జన). శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ (కమ్యూ). శ్రీకిశోరెడ్డి సింహాద్రి (మా).

గుంటూరు-2

శ్రీ చిట్టోలు హనుమయ్య (కాం). శ్రీ పీమిరెడ్డి సుబ్బారెడ్డి (సిం). శ్రీ యస్. వెంకటరత్నం (ఇం).

బాపట్ల

శ్రీ వాసి గురవారెడ్డి (జన) శ్రీ కోన ప్రభాకరరావు (కాం) శ్రీ యం. శేషగిరిరావు (ఇం)

తాడికొండ

శ్రీ టి. నరసయ్య (ఇం) శ్రీ యం. వేణుగోపాలరావు (ఇం) శ్రీ జి. వి. రత్నయ్య (కాం) రామినేని శివనాయుడు పాదరి (ఇం). శ్రీ సుబ్బయ్య బళ్ళమూడి (ఇం).

దుగ్గిరాల

శ్రీ వి. గోపాలరెడ్డి (కాం) శ్రీ టి. నాగేశ్వరరావు (జన) శ్రీ పి. కృష్ణమూర్తి (సిం).

ప్రత్తిపాడు

శ్రీ మన్నె దినవాగయ్య (స్వ) శ్రీ చుక్కా పీదరపాల్ (కాం) శ్రీ మన్నవ శేషయ్య (ఇం) శ్రీ జె. కోటేశ్వరరావు (ఇం)

పెన్నూరు

శ్రీ యలవర్తి హనుమంతరావు (కాం). శ్రీ పన్నవనేని రంగాధరరావు (డి. యం. కె.). శ్రీ డి. రంగారావు (ఇం). శ్రీ గోపిల్ల సత్యనారాయణ (సిం). శ్రీ యస్. మురళీధరరావు (ఇం).

వేమూరు

శ్రీ యర్. రామయ్య (కాం). శ్రీ పైడి వెంకటరావు (స్వ). శ్రీ కె. సత్యనారాయణ (మార్క్సిస్టు). శ్రీ పొన్నల పాడు (రి. మ.)

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 11

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుల ఎన్నికల పర్యటన కార్యక్రమం ఈ క్రింది విధంగా వున్నది.

శ్రీ వై. వి. కృష్ణారావు

వంగారెడ్డి:	ఫిబ్రవరి 17.
నరసాపూర్:	" 18.
మునుగోడు:	" 19.
దేవరకొండ:	" 20, 21.

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ

ఫిబ్రవరి 18 నుండి ఫిబ్రవరి 22 వరకు కోస్తాజిల్లాలలో

మునుగోడు:	ఫిబ్రవరి 23.
రామన్నపేట:	" 24.

శ్రీ దాంగేతోపాటు ఫిబ్రవరి 25 నుండి 27 వరకు అమ్మం, వైజాగ్‌లలో పర్యటిస్తారు.

ఆలేరు.	ఫిబ్రవరి 28
చెన్నూరు.	ఫిబ్రవరి 29

శ్రీ రాజశేఖర్

అదిలాబాద్.	ఫిబ్రవరి 22
బోథ.	ఫిబ్రవరి 23
ఉట్నూరు.	ఫిబ్రవరి 24
అసిఫాబాద్.	ఫిబ్రవరి 25
ఘనపురం:	ఫిబ్రవరి 27
వర్ధన్నపేట:	" 28
వరంగల్:	" 29
ముదిగుడు:	మార్చి 1
మానుకోట:	మార్చి 2

డాక్టర్ రాజబహదూర్‌గౌడ్

ఆదోని:	ఫిబ్రవరి 16
కడప:	" 17
ఇండుర్తి:	" 19
నిర్మిల్:	" 20
నరేళ్ళ:	" 21
బెల్లంపల్లి:	ఫిబ్రవరి 22
గోదావరిఖని:	ఫిబ్రవరి 23
వికారాబాద్.	ఫిబ్రవరి 24
మిర్యాలగూడ:	ఫిబ్రవరి 25
గుంటూరు:	ఫిబ్రవరి 26
ముషీరాబాద్:	ఫిబ్రవరి 27
జైనాబాద్:	ఫిబ్రవరి 28
కొత్తగూడెం	మార్చి ఒకటి
ఇల్లెందు:	మార్చి రెండు
ఏలూరు:	మార్చి మూడు
పాలకొల్లు:	మార్చి నాలుగు
అదిలాబాద్:	మార్చి 11

"బంగ్లాదేశ్‌లో విజయం ప్రజల దుర్భర జీవితాన్ని మరుగుపరచలేదు"

కమ్యూనిస్టు నాయకులు జడ్. ఏ. అహ్మద్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 11

బంగ్లాదేశ్ విముక్తి పోరాట మహత్తర విజయం ప్రజలనిష్కృష్ట జీవితాన్ని మరుగు పరచ లేదని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జడ్. ఏ. అహ్మద్ నిన్న ఇక్కడ అన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో ని "తైనా" వద్ద ఏర్పాటైన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించటంలో పరిపాలనా కాంగ్రెసుపార్టీ ఓట్లు సంపాదించుకొనేందుకు బంగ్లాదేశ్ పోరాట విజయాన్ని ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

ముషీరాబాద్ నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ యం. ఎ. రజాక్ సభకు అధ్యక్షత వహించారు.

భూస్వామ్య వర్గ దృక్పథంగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రగతిశీల భూ సంస్కరణలను వ్యతిరేకించటంతో మొదటి స్థానాన్ని సంపాదించింది. భూసంస్కరణలనుఇప్పటికి అమలుపరచినట్లు రాష్ట్రప్రభుత్వం చెప్పుకుంటున్నది. అయితే వాస్తవానికి ఒక్క ఎకరాన్నికూడ స్వాధీనం చేసుకుని ప్రజలకు పంపిణీ చేయలేదని శ్రీ డాక్టర్ అహ్మద్ విమర్శించారు.

అయితే మరో ప్రక్క "పారిశ్రామ్య విప్లవం" అని కాంగ్రెసుపార్టీ అంటున్నది. వ్యవసాయం ఆధారంగాగల రాష్ట్రంలో కుటుంబం యూనిట్ ప్రతిపాదికపై భూసంస్కరణలు తీసుకురాకుండా పారిశ్రామ్య విప్లవం ఎలా సాధించబడుతుంది అని డాక్టర్ అహ్మద్ ప్రశ్నించారు.

బంగ్లాదేశ్ ఆవిర్భావం భారత్ ఉపఖండంలో సోవియట్ శక్తులను పటిష్టవంతం చేసిందని ఆయన పేర్కొన్నాడు.

ఐక్యతను, ప్రజాసంక్షేమానికి మతతత్వ ప్రాతిపదిక లోనుకాదని చరిత్ర నిరూపించిందని ఆయన అన్నాడు. ముస్లింలీగ్ యాహ్యాఖాన్ యే బంగ్లాదేశ్‌లో 30 లక్షల మంది ముస్లిం ప్రజలను హతమార్చాడని అన్నాడు.

సామాన్యప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషిచేసే కమ్యూనిస్టు అభ్యర్థికి ఓటు చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. యల్. మహేంద్ర, మీరాక్ సుపీలు కూడా ప్రసంగించారు.

రుమేనియా నుండి ఎరువుల దిగుమతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

రుమేనియా నుండి యింకా ఎక్కువ ఎరువులు దిగుమతి చేసుకునే అవకాశాలను భారతదేశం పరిశీలిస్తున్నది.

ఈ విషయమై విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా, రుమేనియా విదేశాంగశాఖ ఉపమంత్రి నికోలాలేతో చర్చించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య ఒప్పందానికి తుది రూపమివ్వేందుకు వీరిద్దరు చర్చలను ప్రారంభించారు.

మాజీ రాజాల ప్రత్యేక సౌకర్యాల రద్దు విషయంలో కేంద్రం వెనకడుగు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

26 వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆమోదం తెలిపినప్పటి చట్టంలోని అంశాలను వేగిరంగా అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ఉద్యుక్తతతో నున్నట్లుగా కన్పిస్తున్నది.

రాజ భరణాలను రద్దు చేయవలసిందిగానూ, ఇప్పటివరకు మాజీ రాజాలు అనుభవిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయవలసిందిగానూ, రాజాలు అన్న భావన రద్దుకుగాను ప్రభుత్వానికి యీ సవరణ చట్టం అధికార మిచ్చింది.

మాజీరాజాల వివాహాలు, హోలు ఎదుట, వారి స్థలాలలోను రాష్ట్ర ప్రభుత్వాలు కాపలా పోలీసులను ఉంచే సౌకర్యాన్ని అనుభవిస్తున్నారు.

మాజీ రాజాల వ్యక్తిగత భద్రత కారణాల రీత్యా కాపలా పోలీసులను ఉపసంహరించవలసిన రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ సూచనలు తెలుస్తున్నవి.

మోటారు వాహనాల చట్టం క్రింద వాహనాలను నమోదుచేసే విషయంలో మాజీ రాజాలకున్న మినహాయింపులను ఉపసంహరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర హోంమంత్రిత్వశాఖ కోరింది.

ఇప్పటివరకు మాజీ రాజాలకు స్వంత సంబంధపేట్లు, అనేక సందర్భాలలో వారి సంస్థానాల పేర్లు ఉంటున్నాయి. వాహనాలను నమోదుచేయించుకొనవలసిందిగా మాజీ రాజాలను అడగవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు హోం మంత్రిత్వ శాఖ సలహా యిచ్చింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి వైఖరి

26 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని అంశాలను అమలు జరపడం చాలా నెమ్మదిగా జరుగుతున్నదని కేంద్ర హోం శాఖ సైట్ మంత్రి శ్రీ రామనివాస్‌మిర్దా దృష్టికి రాజస్థాన్ ముఖ్య మంత్రి శ్రీ బరకతుల్లా ఖాన్ గురువారం నాడు తెచ్చారు.

రాజస్థాన్ లాంటి సరిహద్దు రాష్ట్రాలలో మాజీ రాజాలకు పోలీసులను తేలా యింపడం సాధ్యంకాదని శ్రీ ఖాన్ చెప్పినట్లు తెలుస్తున్నది. వాస్తవంగా మాజీ రాజాలకు భద్రత అవసరం లేదు. రాజ్యాంగ సవరణ భావాన్ని ఉల్లంఘించడానికి వీలులేదని ఆయన చెప్పాడు.

ఉచిత వైద్య సౌకర్యాలు, కొన్ని సుంకాలు, పన్నులనుంచి మినహాయింపు, రాష్ట్రపతి అనుమతి లేకుండానే పేనులనుంచి మినహాయింపు, ఆయుధ చట్టంక్రిందనమోదు చేయించుకోకుండానే ఆయుధాలను పొందే అవకాశం లాంటి ప్రత్యేక సౌకర్యాలను మాజీరాజాలు యిప్పటివరకు అనుభవిస్తున్నారు.

26 వ రాజ్యాంగ సవరణలోని 3 వ సెక్షన్ రాజ్యాంగంలో కొత్త ఆర్టికల్‌ను చొప్పించింది. 26 వ సవరణచట్టం ప్రారంభానికి ముందు రాజాలుగా రాష్ట్రపతిచే గుర్తింపబడినవారు, రాజాలు గానుగా గుర్తింపబడినవారికి ఆచట్టం మోసం అనంతరం రాజాలుగానగి లేదా రాజాల వారసులుగాగాని గుర్తింపడం జరగదని, వారు గుర్తింపు రద్దవుతుందని ఆ ఆర్టికల్ స్పష్టం చేసింది

రుమేనియా నుండి ఎరువుల దిగుమతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

రుమేనియా నుండి యింకా ఎక్కువ ఎరువులు దిగుమతి చేసుకునే అవకాశాలను భారతదేశం పరిశీలిస్తున్నది.

ఈ విషయమై విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా, రుమేనియా విదేశాంగశాఖ ఉపమంత్రి నికోలాలేతో చర్చించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య ఒప్పందానికి తుది రూపమివ్వేందుకు వీరిద్దరు చర్చలను ప్రారంభించారు.

ఒంగోలు, అద్దంకిలలో హర్తాళ్

పొగాకు రైతుల ఆందోళనకు సానుభూతిగా

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, ఫిబ్రవరి 11

పొగాకు రైతుల ఆందోళనకు సానుభూతిగా, కంపెనీలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఒంగోలు, అద్దంకిలలో నేడు హర్తాళ్ జరిగింది.

హర్తాళ్ జయప్రదంగా జరిగింది. నిన్న 11 మందిని పోలీసులు అరెస్టు చేసిన అనంతరం బహిరంగసభ జరిగింది. బహిరంగసభలో జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ నాదాని వెంకటస్వామి బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. పొగాకు కంపెనీలు అనుసరిస్తున్న తలవిసను వైఖరిని విమర్శించారు.

అనంతరం నాలుగువేల మందితో పెద్ద ప్రదర్శన జరిగింది.

నిరాహారదీక్షలో నేడు రెండవ దశంలో పాల్గొన్నాడు. శ్రీ మన్నె వెంకటేశ్వర్లు నాయకత్వాన 15మంది యీ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

(మరొకటి విజయాలు 2 వ పేజీలో)

భుట్టోచే మరోదఫా సంస్కరణల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

పాక్ అధ్యక్షుడు భుట్టో నేడు కొన్ని కార్మిక సంస్కరణలను కరాచీ నుండి రేడియో, టెలివిజన్ ద్వారా ప్రకటించారు.

పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు ప్రాతినిధ్యం, కార్మికుల ఆదాయాలు పెంచే వార్షిక వేతనాలనిర్ణయానికై ప్రస్తుతం వున్న పద్ధతిని మరింతకఠినతరం చేయడమేగాక లైసెన్సు రద్దుతో సహా కఠిన శిక్షలు విధించేటట్లు సంస్కరణలలో మార్పులు చేశారు.

అమెరికా అధికారులతో శ్రీ రుమా చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 11

ఉపఖండంలో యుద్ధానంతరం మొదటి సారిగా భారత్ రాయబారి శ్రీ యల్. కె. ఝా నిన్న విదేశాంగశాఖకువెళ్ళి ఉన్నతస్థాయి సంభాషణలు జరిపారు.

అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి జోసెఫ్ సిస్కోతో శ్రీ ఝా కలుసుకున్నారని విదేశాంగశాఖ ప్రకటించింది. జనవరి 20 వ తేదీన ఉమంటి ఉన్నత్తరాయి నమాపేక్షే జరిగినవి తెలిపారు.

భారత్‌లో తర్వాత జరిపేందుకు అమెరికా సిద్ధమేనంటూ నిక్సన్ ప్రకటించినప్పటికీ యుద్ధానికి భారతదేశమే కారణమంటూ నిక్సన్ చేసిన ఆరోపణలపై భారతీయ అధికారులు కోపంగా వున్నారని దౌత్యవర్గాలు తెలిపాయి.

కృష్ణన్ పర్యటన కార్యక్రమంలో మార్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ యస్. కె. కృష్ణన్ పర్యటన కార్యక్రమంలో మార్పు జరిగింది.

ఈ మార్పు ప్రకారం శ్రీ కృష్ణన్ కార్యక్రమం ఈ క్రింది విధంగా వుంటుంది.

ఫిబ్రవరి 15	ఒంగోలు
ఫిబ్రవరి 16	ఏలూరు
ఫిబ్రవరి 17	రాజమండ్రి
ఫిబ్రవరి 18	కొత్తపూడెం
ఫిబ్రవరి 19	మహబూబాబాద్
ఫిబ్రవరి 20	హైదరాబాద్

బంగ్లాదేశ్‌కు నెదర్లాండ్స్ లగ్జెంబర్గ్ బెల్జియంల గుర్తింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నెదర్లాండ్స్, లగ్జెంబర్గ్, బెల్జియంలు ఆదివారం బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాయి.

బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని తమ ప్రభుత్వాలు - పూర్తి దౌత్యస్థాయిలో గుర్తించాయని తెలుపుతూ నెదర్లాండ్ లగ్జెంబర్గ్

ఢిల్లీ పరిశీలకుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

అమెరికా పార్లమెంటు మూడు వత్సరాలు యీ రోజు సమర్పించిన విదేశాంగ విధాన గతంలో అనుసరించిన తప్పుడు విధానాలను సమర్థించుకునే ప్రయత్నంగా వున్నదని ఢిల్లీ పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే అదే సమయంలో దక్షిణాసియాలో జరిగిపోయిందాన్ని అమెరికా స్థానాన్ని కాపాడుకునేందుకు యీ విధానం ఉద్దేశించబడింది.

ఇంగ్లాండికి సంబంధించి సమయంలో అనుసరించిన తెలివి తక్కువ విధానాలను సరిదిద్దుకునే ఇదులు యింకా అగ్రరాజ్యాలను చూచినట్లే అమెరికాను కూడా చూస్తే నూతన ఆర్థిక, రాజకీయ దర్పాలు ప్రారంభించేందుకు అమెరికా సిద్ధమేనంటూ చెప్పారు.

విక్సన్ ప్రకటనపై అధికారవర్గాలు వ్యాఖ్యానించలేదు.

దక్షిణాసియాలో అత్యంత బలవత్తర దేశమైన భారతదేశం ఉపఖండంలోని పొరుగు దేశాల ఎడ్ల అనుసరించే వైఖరిపై ఆధారపడి ఆర్థిక, రాజకీయ దర్పాలు జరుగుతాయని నిక్సన్ పిలిచి మరలు దాని అభ్యంతరకరమైనదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

సోషలిస్టుపార్టీ 27 సీటుకు పోటీ

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, ఫిబ్రవరి 10

పశ్చిమ బెంగాల్‌లో సోషలిస్టుపార్టీ 27 సీట్లకు పోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జీవన్ మిత్రా నేడిక్కడ చెప్పారు.

తమ పార్టీ స్వంత కార్యక్రమంపై ఎన్నికలలో పోటీ చేస్తుందని, పశ్చిమబెంగాల్ రాజకీయాలలో ప్రజాతంత్ర వామపక్ష ప్రతిపక్ష పార్టీగా వ్యవహరిస్తుందని అయన చెప్పారు.

వ్యక్తిగత హింసాకాండను తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. పార్టీకి ఐదుమైనవిమోక వర్గాలలోనే తాము పోటీ చేస్తున్నామని కాంగ్రెసును వ్యతిరేకించి వామపక్ష పార్టీలు తమను బలపరచాలని అయనన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో 500 పైగా నామినేషన్లు

కలకత్తా, ఫిబ్రవరి 10

పశ్చిమబెంగాల్‌లో ఇప్పటికి 500మందికి పైగా నామినేషన్‌లు దాఖలు చేశారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీ అప్పూబాలాల్ మజుందార్‌బాగ్‌దా నియోజక వర్గానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అదే నియోజక వర్గానికి మార్క్సిస్టు అభ్యర్థి కూడా నామినేషన్ దాఖలు చేశారు.

కాంగ్రెసుపార్టీ ఆ నియోజకవర్గానికి పోటీ చేయడం లేదు.

బీహార్‌లో ఎన్నికల ఒప్పందం

పాట్నా, ఫిబ్రవరి 10

బీహార్‌లో సీట్ల పద్ధతిపాలను సంబంధించి కాంగ్రెస్, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం మొత్తం రాష్ట్రంలోని 318 స్థానాలూ, కాంగ్రెస్ 268, కమ్యూనిస్టుపార్టీ 49 పి.యస్.పి. 1 సీట్లకు పోటీ చేస్తాయి.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ విద్యాకర్ కవి., రాష్ట్ర కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి శ్రీ జగన్నాథ్ సర్కార్, పి. యస్. పి. నాయకులు శ్రీ రామ్‌సరణ్‌సింగ్‌లు దర్పలలో పాల్గొన్నారు.

అగా మహమ్మద్ అలీపై విచారణకు ఉత్తర్వు

మోగ, ఫిబ్రవరి 11

పాకిస్తాన్ మాజీ అధ్యక్షులు యాహ్యాఖాన్ పోషణలు పాకిస్తాన్ మాజీ గూఢచారి శాఖ అధిపతి అయిన అగా మహమ్మద్ అలీపై విచారణను పాక్ అధ్యక్షులు భుట్టో ఉత్తర్వులు జారీచేసినట్లు లండన్ నుంచి వెలువడే "డెయిలీ జంగ్" పత్రిక పేర్కొంది.

తన అధికారాలను అగా మహమ్మద్ అలీ దుర్వినియోగపరిచాడని, తన పేరుతో సాహివాల్ జిల్లాలోని ఒక వ్యవసాయ క్షేత్రాన్ని కేటాయించుకున్నాడని యీ పత్రిక రాస్తూ పిలికి విలేకరి పేర్కొన్నారు. పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ నాయకత్వంలో విభేదాలు సృష్టించేందుకు ప్రభుత్వ నిధులను దుర్వినియోగ పరచారని ఆ విలేకరి పేర్కొన్నారు.

పెట్టుబడిదారీ పంథాయే అసమానతలకు కారణం

హైద్రాబాద్ సభలో శ్రీ చంద్రప్పన్ స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 11

వెనుకబాటుతనమనేది కేవలం తెలంగాణాకు సంబంధించిన సమస్యేకాదని, కాంగ్రెస్ పాలకులు పెట్టుబడిదారీ పంథాను అవలంభిస్తున్నంతకాలం ప్రాంతీయ అసమానతలు తప్పవని అఖిలభారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు శ్రీ సి. కె. చంద్రప్పన్ నేడిక్కడ అన్నారు

ముషీరాబాద్ నియోజకవర్గంలో దిక్కుడ పల్లిలో గతిశాంతి జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అయన పైవిధంగా అన్నారు. సభకు ముషీరాబాద్ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎం. ఎ. రజాక్ అధ్యక్షత వహించారు. సిపిఐ కమ్యూనిస్టు పక్షం కార్యకర్త శ్రీ కె. ఎస్. మహేంద్ర ప్రసంగిస్తూ కార్మికుల జీవన పరిస్థితులను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్న శ్రీ రజాక్‌ను గెలిపించవలసిందిగా కోరారు.

శ్రీ మహేంద్ర తన ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు

25సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ప్రజల సమస్యలు పెరిగి పోయాయి. నిత్యం పెరుగుతున్న ధరలు సామాన్య మానవుల జీవితాలను దుర్భరం చేశాయి. కాంగ్రెసు ప్రభుత్వం భూస్వామ్య స్వార్థపర వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నది.

తెలంగాణా ప్రాంతం వెనుకబాటు తనానికి కాంగ్రెసు పార్టీదే బాధ్యత. సామాన్య మానవుని జీవితాన్ని మెరుగు పరచేందుకు ఉద్యమ ప్రాంతాలలోని భూస్వామ్యశక్తులను వ్యతిరేకించాలంటే అత్యవసరంగా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కమ్యూనిస్టు అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య సముపార్జన రోజుల్లో రామరాజ్యాన్ని వెలకొల్పుతామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది. అయితే ఎన్నికలయిన కాంగ్రెస్‌వాదులు ఈ విషయాన్ని ప్రస్తుతం మరచిపోయారు అని శ్రీ చంద్రప్పన్ తన ప్రసంగంలో అన్నారు.

అయన యింకా యిలా అన్నారు:

25 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా సామాన్య మానవుని జీవితం దుర్భరంగా తయారైంది. నిరుద్యోగం పెరిగిపోయింది. ధరలు పెరుగుతున్నాయి. ధనికుల పేదల మధ్య వ్యత్యాసం పెరుగుతూ వుంది.

ఇవన్నీ స్వాతంత్ర్యా నంతరం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తూవచ్చిన పెట్టుబడిదారీ పంథా ప్రత్యక్ష ఫలితాలే.

పెట్టుబడిదారీ పంథా ఫలితాలు దేశపు గరీబు కూడా ప్రమాదంగా పరిణమించే అవకాశాలున్నవి. ప్రాంతీయతత్వం, పిల్చిన్న కర దోరణులు ఈ పంథా ప్రత్యక్ష ఫలితాలే

వెనుకబడినతనాన్ని ఆధారంగా తీసుకొని ప్రజలను రెచ్చగొట్టిన శ్రీ చెన్నారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఇప్పుడు ఓట్లు ఇవ్వవలసిందిగా శ్రీమతి గాంధీ శ్రీ చెన్నారెడ్డి కలసివస్తున్నారు.

కాంగ్రెస్ నిత్యకృషిలాలయే తప్పవెనుక బాటుతనానికి కారణమని ప్రజలు గుర్తించారు. కమ్యూనిస్టుపార్టీ మాత్రమే ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరించారు

తమ వైఫల్యాలను వదలుకొనేందుకే కారణమని ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు నానాయాగీ చూపుతున్నారు. అయితే ఎవరద తెలిసింది.

ఎక్కడ కేంద్రీకరించబడి వుందో వారికి దాగా తెలుసు నెహ్రూ హయాంలో ఏర్పాటు చేసిన కమిటీ దేశ సంపదలో 75 శాతం 75 గుత్త కుటుంబాల చేతుల్లో కేంద్రీకరించబడి వున్నదని స్పష్టంగా తెలిపింది. ఈ 75శ కోట్ల సొమ్ము ఎన్నుల ఖర్చు యీ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ దావన్ వ్యయంగా ప్రకటించారు. సమ్మెలు చెల్లిందని ఎవరు మరచిపోరాదు. 75 గుత్త కుటుంబాల వారే. అంతకాదు. అదే సమయంలో శ్రీ దావన్ మరో విషయం కూడా తెలిపారు. దేశంలో ఉన్న 4 వేల కోట్లకు పైగా పెట్టుబడుల్లో చాలా మణి అవుతున్నదని. దొంగ డబ్బు పోటీ ఆర్థిక వ్యవస్థగా చెలామణీ అవుతున్నదని అయన తెలిపారు. ఈ దొంగ డబ్బు ఎవరి చేతుల్లో వుంది? దొంగ వ్యాపారం ఎక్కడ జరుగుతుంది. ఆ విషయం ప్రభుత్వానికి తెలియదా? దొంగ డబ్బును వెలికితీసేందుకు ఈ ప్రభుత్వం ఏనైనా దర్యాప్తు తీసుకుందా? లేదు తీసుకోలేదు. మరెందుకు తీసుకోలేదు? దొంగ వ్యాపారం, అక్రమ విద్యాపారం పాలక పార్టీ కిమూలస్తంభాలుగా వుంటే ఈ ప్రభుత్వం ధర్యాలు ఎలా తీసుకుంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పోషణం అనడం కూడా ఇదే అని శ్రీచంద్రప్పన్ విశదంగా వివరించారు

"భూస్వామ్య వర్గాలు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో తిష్టవేసి వున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌పై ఏభజన ప్రభావం ఎమీలేదని, సిండికేట్ శక్తులన్నీ కాంగ్రెస్‌లో వున్నాయని అయన అన్నారు. ఇలాంటి శక్తులు ప్రజలకెప్పటికీ మేలుచేయవని శ్రీ చంద్రప్పన్ స్పష్టపరిచారు.

ఒక్క భారత కమ్యూనిస్టుపార్టీమాత్రమే భూసంస్కరణలను సరిగా అమలుపరచగలదని అయన అన్నారు.

రాష్ట్ర రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పాలనలో మేలుకలిగిన వర్గాలపైనా, హరిజనులపైనా అమానుషమయిన దుర్భరదుస్థితులు కలుగుతున్నాయని తెలిపారు

కొండచరియ కూలి 100 మంది మృతి

టెహరాన్, ఫిబ్రవరి 11

ఇరాన్‌లోని ఒక ప్రాంతంలో కొండ చరియ కూలి పరిశుభ్రంగా షెర్వాన్ గ్రామం మంతా నిండే సమాధయింది.

20 ఇళ్లుదాకా వెంచిన 100 మంది మృతి జరిగిందని అధికారసమాచారం తెలిపింది.

లండన్‌లో బ్లాకౌట్

బొగ్గు గని కార్మికుల సమ్మె కొనసాగింపు

లండన్, ఫిబ్రవరి 10

సమ్మె చేస్తున్న బొగ్గుగని కార్మికులను, తాతియ కోర్టుబోర్డు మధ్య యింకా ఎలాంటి ఒప్పందం కుదరనందువలన అనుకున్నదానికన్నా ఒకరోజుముందుగానే లండన్‌నగరంలో మొదటి బ్లాకౌట్ అరిగింది.

వెలువరి ఉష్ణోగ్రత పడిపోయినప్పుడు విద్యుత్ కోత్తు ఎక్కువగా బ్లాకౌట్ ప్రకటించింది

తాతియ కోర్ బోర్డు కొన్ని ప్రతిపాదనలు చేయగా గని కార్మికుల తాతియ యూనియన్ తిరస్కరించింది. సంప్రదింపులు కొనసాగుతున్నాయని యు. ఎస్. ఐ. వార్తా సంస్థ తెలియ చేసింది.

బ్లాకౌట్ సమయంలో విద్యుత్ సరఫరా రాత్రంతటిని డిపెక్టివ్ చేయవలసిందిగా ప్రజలను విద్యుత్‌కోత్తు హెచ్చరించింది. విద్యుత్ సరఫరా ఆపివేయడం కనీసం 24 గంటల పాటు వెడిపోకుండా ఉండుటందని ఆందోళన పూనుకున్నట్లయి గృహస్థులకు విద్యుత్ కోత్తు హెచ్చరించింది.

సౌండ్, గాస్‌లాంప్‌లు డిమాండ్ పెరిగినందున పెరిగినందున లండన్ స్టోర్స్ తెరిచాయి.

ప్రధానమంత్రి బొగ్గుపరిశ్రమ సంప్రదింపుల్యా కౌన్సిల్‌లో తగినంత బొగ్గు కొనడానికి వేడి కొరకు కొందరు తమ పర్యటనను తగులబెట్టారు.

80 ఏళ్ళ వృద్ధ మహిళ డ్రైవింగ్ టెస్టుకు వెళ్లడానికి, ఒక వృద్ధవ్యక్తి తన బెడ్‌ను తగులబెట్టారు

సహాయం చేస్తామని లండన్‌లోని అధికారులు వాగ్దానం చేసినప్పటికీ, మరొక వారం వరకు బొగ్గు కొరకే పరిస్థితి లేదు.

పర్మింగ్‌హాంలో ఏలాదిమంది మెటల్ కార్మికులు ఒకరోజు సానుభూతి సమ్మె చేయగా మరొక విద్యుత్ కేంద్రం స్తంభించి పోయింది. సానుభూతి సమ్మె చేసిన కార్మికులు 700 మంది పోలీసుల పలయాన్ని ఛేదించుకొని సార్ట్లీకోక్ పర్మింగ్‌హాం చుట్టుముట్టారు.

ఇప్పటి వరకు నడిచేస్తున్న ఇంధన నిల్వ కర్మాగారం గేట్లను మూసివేయడానికి పర్మింగ్‌హామ్ పోలీసు అధికారి నిర్ణయించారు

నార్ట్లీ పోరాటాన్ని పెద్దవిజయంగానూ, దార్శనికత మరుగాను బొగ్గు గని కార్మికులు అభివర్ణించారు.

40 వేలమంది మెటల్ కార్మికులు బొగ్గు గని కార్మికుల సమ్మెను బలపరిచారు. కోక్ పర్యుకు రవాణా చేయడానికి 8 వేల మంది పర్మింగ్‌హాం డ్రైవర్లు తిరస్కరించారు.

కేరళ పారిశ్రామికాభివృద్ధి సమస్యలపై చర్చ

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

కేరళ వత్తర పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన సమస్యలను కేరళ పార్లమెంటు సభ్యుల సమావేశంలో నేడు తర్పించారు. ఈ సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మేనన్ ఏర్పాటు చేశారు.

మొత్తం పార్లమెంటు సభ్యులు 28 మందిలో 8 మంది, రాష్ట్ర మంత్రులు యితరు వున్నతాధికారులు హాజరయ్యారు.

కేరళ సమస్యలపై వచ్చే పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగించాల్సిన వివరాలను యీ సమావేశంలో వివరించారు.

ముఖ్యమంత్రి వెలడి

సమావేశం అనంతరం ముఖ్య మంత్రి శ్రీ అచ్యుత మేనన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఎజెండాలో 48 అంశాలున్నాయని తాపిపై అసంపూర్ణంగా తర్పలు జరిగాయని మార్చిలో తిరిగి మరో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

సమావేశంలో కొందరు కొన్ని వివరాలు అడిగారు వాటికి సమాధానం యిచ్చారు.

పారిశ్రామికీకరణ పథకం, కొత్తకోడ్ వద్ద కాకరాయి ప్రాజెక్టు తదితర విషయాలపై తర్పలు జరిగాయి.

కోయంబత్తూరు జౌళి కార్మికుల సమ్మె; 12 నుంచి త్రైపాక్షిక చర్చలు విఫలం

మద్రాసు, ఫిబ్రవరి 11

కోయంబత్తూరు జిల్లా జౌళి కార్మికుల సమ్మె నోటీసు విషయమై నిన్న యిక్కడ జరిగిన త్రైపాక్షిక తర్పలు విఫలమయ్యాయి. 50 వేలమంది జౌళికార్మికులు ఫిబ్రవరి 12 నుంచి సమ్మె సాగిస్తారు.

త్రైపాక్షిక తర్పల్లో కార్మిక ప్రతినిధులు రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు

యజమానుల మొండివైఖరి

తర్పల్లో యాజమానులు మొండివైఖరి వహించారని, రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారంచేందుకు అత్యంత శ్రద్ధ చూపలేదని కారణంగా ఫిబ్రవరి 12 నుంచి సమ్మె ప్రారంభించడం అనివార్యమవుతున్నదని తర్పలు ముగిసిన తర్వాత సంయుక్త కార్యాచరణ కమిటి కార్యదర్శి శ్రీ కలియన్నన్ విలేకరులతో అన్నారు.

కార్మికులతో సంప్రదించిన తర్వాత కార్యాచరణ విషయమై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

వరిష్కారం కనుగొనేందుకు వ్యక్తిగత ఇచ్చి నిమిత్తం సమ్మెను నెల రోజులపాటు వాయిదా వేసుకోవలసిందిగా తాము కార్మిక ప్రతినిధులను కోరామని తమిళనాడు కార్మిక మంత్రి, పరిశ్రమలమంత్రి విలేకరులతో అన్నారు.

జిల్లాలో వి మూతపడిన మిల్లులను, పక్రమంగా నిర్వహించబడని మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న డిమాండుతోనే సమ్మె మొత్తం 19 డిమాండ్ల సాధనకోసం కొనసాగిస్తామని కార్మికులు సమ్మె ప్రారంభించనున్నారు.

మిలాం స్వాధీనం, 8½ శాతం కనీస బోనస్, గ్రాట్యుటీల హెచ్చింపు వగైరా డిమాండు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి కనుక కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతినిధివర్గాన్ని పంపుకోవలసిందిగా తాము ట్రేడ్ యూనియన్ నాయకులకు చెప్పామని తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ మాధవన్ విలేకరులతో అన్నారు.

జనసంఘ్ అభ్యర్థి జాడతెలియని స్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఆదిలాబాద్ జిల్లా చిన్నూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న జనసంఘ్ అభ్యర్థిని కాంగ్రెస్ కార్యకర్తలు ఎత్తుకు పోయారని జనసంఘ్ వర్కింగ్ కార్యదర్శి శ్రీ వి. యల్. రెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఈ విషయమై చిన్నూరు రిటర్నింగ్ ఆఫీసర్‌కు, పోలీసు అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ నియోజకవర్గంలో తెలంగాణా ప్రాంతీయ కమిటి అధ్యక్షుడు శ్రీ రాజమల్లు జనసంఘ్ అభ్యర్థులమధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది

పంజాబ్‌లో అకాలిదళ్ అభ్యర్థులు

చండీగఢ్, ఫిబ్రవరి 10

పంజాబ్‌లో అకాలిదళ్ (సంగ్రూరింగ్ వర్గం) పోటీ చేస్తున్న 7 నియోజక వర్గాల అభ్యర్థులను నేడు ప్రకటించింది. కాంగ్రెస్, అకాలిదళ్ (సంగ్రూర్‌వర్గం)ల మధ్య ఎన్నికల సర్దుబాట్లు కుదిరాయి.

నిన్న లూధియానాలో జరిగిన పార్టీ పార్లమెంటరీ కమిటి సమావేశం అభ్యర్థుల జాబితాను ఆమోదించిందని రాష్ట్ర అకాలిదళ్ కార్యదర్శి శ్రీ రాజేందర్‌సింగ్ నేడు పత్రికలవారికి చెప్పారు.

డి.ఎం.కె. అనుచిత నిర్ణయం

కమ్యూనిస్టు ప్రతినిధి విమర్శ

పుదుచ్చేరి, ఫిబ్రవరి 10

కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలతో సంప్రదింపులు జరపకుండా పుదుచ్చేరిలోని అరియాంకుప్పం శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికకు డి. ఎం. కె. పార్టీ తమ అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించడం తీసుకోవడం అనుచితమైన చర్య అని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ విమర్శించారు.

అరియాంకుప్పం శాసనసభ నియోజకవర్గానికి తమ అభ్యర్థినిలిపివడానికి మద్రాసులోని కేంద్ర డి. యం. కె. నాయకులు నిర్ణయం తీసుకున్నారు.

పై నియోజకవర్గ ఉపఎన్నికకు ఇతరభాగ స్వామ్యపార్టీలతో తర్పలుజరిపి అన్ని పార్టీలకు ఆమోదయోగ్యమైన అభ్యర్థిని నిలబెట్టడానికి కమ్యూనిస్టుపార్టీ ఇటీవల తీర్మానించిందని, తీర్మానం ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికీ, పుదుచ్చేరి జిల్లా డి. యం. కె. కార్యకర్తలకీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రికీ సంప్రదించి ఆ ప్రతినిధి వివరించాడు.

వారివద్ద నుండి ఇంకా ఎలాంటి సమాధానం అందలేదని ఆయన తెలిపారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కేంద్ర - రాష్ట్ర సంబంధాల పునర్వ్యవస్థీకరణకు కృషి చేయగలనని, జనసంఘ్ తనఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది.

దక్షిణ వియత్నాంపై అమెరికా బాంబు దాడులు

సైగాన్, ఫిబ్రవరి 10

దక్షిణ వియత్నాంపై అమెరికా నేడు పెద్ద ఎత్తున బాంబుదాడి ప్రారంభించింది.

ఈ సారి దాడి గతంలోకంటే 10 రెట్లు పెద్దదిగా వున్నదనీ, ఈసంవత్సరంలో ఇంత పెద్దయెత్తున నిర్వహించడం జరగడం ఇదే మొదలనీ ఏ వార్తాసంస్థ తెలిపింది.

ఘోర ఎత్తున జరిగిన ఈ దాడిలో 200 అమెరికా యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. విమాన క్షిపణులను వినియోగించడం, క్షిపణి ప్రయోగ స్థలాలపై దాడి జరిపేందుకూ ఈ దాడి ఉద్దేశించబడింది.

ఉత్తర వియత్నాంపై కూడా దాడికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది అమెరికా సైనికుల నిర్వహణను హనాయ్‌గా రద్దు చేశారు. నష్టపరిహారంలోని రెండు పోకలను నష్టపరచారు. ఎత్తివేసిన బి.52 యుద్ధవిమానాల సంఖ్యను అపారంగా పెంచారు అని అభిజ్ఞవర్గాల కథనం.

వియత్నాం, హంగరీ సంయుక్త ప్రకటన

హనోయ్, ఫిబ్రవరి 10

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ శాంతి వత్రతాన్ని అమెరికా అంగీకరించాలని ఉత్తర వియత్నాం హంగరీలు నేడొక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశాయి.

ఉత్తర వియత్నాంలో పాంరోజాల అధికార పర్యటన అనంతరం హంగరీ ప్రధాని జెనోపాక్ స్వదేశానికి వెళ్ళే ముందు ఈ సంయుక్త ప్రకటన వెలువడింది

జెనోపాక్ పర్యటన సందర్భంగా రెండు ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది. ఈ మేరకు ఉత్తరవియత్నాంకు హంగరీ పైన

శ్రీ అజయ్‌ముఖర్జీ నామినేషన్

కలకత్తా, ఫిబ్రవరి 10

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, శ్రీ నుకీర్ ధాలా నేడు నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీ అజయ్ ముఖర్జీ ఉల్లుకు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీ నుకీర్ ధాలా ఎహిసాబార్ నియోజక వర్గం నుండి నామినేషన్ దాఖలు చేశారు.

ఒంగోలు పుగాకు రైతుల ఆందోళన ఉధృతి

సానుభూతిగా కాలేజీ విద్యార్థుల సమ్మె : పోలీసు లాఠీఛార్జీ : పలువురి అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, ఫిబ్రవరి 10

ఒంగోలు జిల్లా పొగాకు రైతులు ప్రారంభించిన ఉద్యమం నేడు రెండవ రోజులో ప్రవేశించింది. రైతులకు సానుభూతిని వ్యక్తం చేస్తూ విద్యార్థులు కూడా సమ్మెను ప్రారంభించారు.

రైతుల సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగించాలని విద్యార్థులు నిర్ణయించారు. నిన్న ప్రారంభమైన నిరాహారదీక్ష నేడు కూడా కొనసాగింది. జిల్లా కలెక్టరుతో రైతులు జరిపిన చర్చలు విఫలం కావటంతో భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు అయ్యన్నపేట్ పత్రంపద్ద రైతులు విస్తృతసమావేశమయ్యారు. ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాలని రైతులు నిర్ణయం తీసుకున్నారు.

సమావేశం అనంతరం వేలాది రైతులు విద్యార్థులు రైల్వే స్టేషన్‌కువెళ్ళి హౌరా ఎక్స్‌ప్రెస్‌ను గంటపాటు నిలిపివేశారు. అనంతరం పోలీసులువచ్చి లాఠీచార్జి చేశారు. విద్యార్థి నాయకులు శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లుతో సహా 12 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టయినవారిలో శ్రీయుతులు బి. కోటేశ్వరరావు, శ్రీరాములు, ఎస్. రామస్వామి, వి. యోగేశ్వరరావు, ఎం. పద్మయ్య, ఎం. వెంకటేశ్వర్లు, ఎస్. వీరయ్య, జి. ప్రభాకరరావు, వి. రంగనాయకులు వున్నారు.

పొగాకు రైతుల కడగండ్లు

సత్తెనపల్లి తాలూకాలో

సత్తెనపల్లి, ఫిబ్రవరి 10

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా రైతాంగం పక్కివీయా పొగాకు అమ్ముకుపోక పాలా యిస్తూనుండడం గురవుతున్నారు.

ఈ తాలూకాలో ముఖ్యమైన వ్యాపారం పక్కివియా పొగాకు. అక్టోబరునెలలో అప్పుడే వచ్చిన పక్కను ఇస్తూ రు. 40 ల నుండి రు. 45 ల వరకు అమ్మి పొగాకు కొనుగోలుకు, పశువులకు, మందులకు అప్పు పెట్టి పొగతోటలు వేశారు.

ఇళ్ళలో వున్న నగలు తాకట్టు పెట్టి వాటిగా రూపాయల నుండి కొమ్మిది రూపాయల వడ్డీలకు డబ్బు తెచ్చి అప్పు బొగ్గుడు, 145 రం చొప్పున ధ్లాకుల కొనవలసి వచ్చింది. అదికూడా దొరకక అప్పు రు. 9 నుండి రు. 10 వరకు కొని పొగాకు క్యూరింగ్ చేస్తే తిరా అమ్మబోయే అప్పటికి కొనే దిక్కులేనంతా పోయింది.

గతంలో తాలూకాలోవున్న ఐ యస్. టి. డి. కంపెనీ ఈ సంవత్సరం తన ప్రాంతీయను ఎత్తివేసింది, ఒక్క సత్తెనపల్లిలోమాత్రం వుంచారు. ఇక్కడ కూడా 100 కిక్కుదాటితే 15 నుండి 20 చొప్పున వరకు నామమాత్రంగానే కొంటున్నారు. ఇతర ప్రైవేట్ కంపెనీలు అసలు తెరవనే లేదు.

60 మైళ్ళలోపున్న చిలకలూరిపేట, 30 మైళ్ళలోపున్న గుంటూరు చెక్కులు తీసుకపోతే రు. 550 కు కొనే పొగాకును రు. 225 నుండి రు. 300 లకు కొంటున్నారు. ఈ విధంగా ప్రతిరైతు వేల రూపాయలను నష్టపరవలసి వస్తుంది.

కనుక రైతులను పీల్చుకతినే ఈకోపిడి వ్యాపారులను అరికట్టి ప్రభుత్వ మేనేజరుగా రైతులందరి పొగాకును న్యాయమైన రేటుకు కొనుగోలు చేయడం ప్రారంభించి వలసిందిగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దర్శి పానకాలరావు ఒకప్రకటనలో కోరారు.

కోడిగుడ్డు ధర పెరుగుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న రాష్ట్ర కోడిగుడ్డు పథకం క్రింద కోడిగుడ్డు ధర పెరుగుదల కనిపిస్తుంది.

ఈ పథకం క్రింద ఇప్పటి వరకు 100 కోడిగుడ్డు రు. 7 కు అమ్మబడేది. ఇప్పుడు రు. 8 కు అమ్మబడుతున్నది.

ఈ పథకం క్రింద ఇప్పటి వరకు 100 కోడిగుడ్డు రు. 7 కు అమ్మబడేది. ఇప్పుడు రు. 8 కు అమ్మబడుతున్నది.

"ఐరాసలో ప్రవేశానికి బంగ్లా తరఫున అభ్యర్థన రాలేదు"

ఐ. రా. స. ఫిబ్రవరి 10

ఐ. రా. స. లో ప్రవేశానికై బంగ్లాదేశ్ తరఫున ఇప్పటికి ఎలాంటి అభ్యర్థన తమ కందలేదని ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డిమ్ నేడిక్కడ పత్రికా సమావేశంలో చెప్పారు.

ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరించిన తర్వాత అయన పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం ఇదే మొదలు.

బంగ్లాదేశ్‌కు అనేక దేశాలు గుర్తించాయనీ, అయితే రాజకీయ రంగంలో ఐ.రా.స తీసుకునే తర్పలు భద్రతా సంఘం, లేక జనరల్ అసెంబ్లీ చేసే నిర్ణయాలపై ఆధారపడి ఉంటాయని అయన తెలిపారు.

వియత్నాం, హంగరీ సంయుక్త ప్రకటన

హనోయ్, ఫిబ్రవరి 10

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ శాంతి వత్రతాన్ని అమెరికా అంగీకరించాలని ఉత్తర వియత్నాం హంగరీలు నేడొక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశాయి.

ఉత్తర వియత్నాంలో పాంరోజాల అధికార పర్యటన అనంతరం హంగరీ ప్రధాని జెనోపాక్ స్వదేశానికి వెళ్ళే ముందు ఈ సంయుక్త ప్రకటన వెలువడింది

జెనోపాక్ పర్యటన సందర్భంగా రెండు ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది. ఈ మేరకు ఉత్తరవియత్నాంకు హంగరీ పైన

పుగాకు రైతులమనవిజయం

కొనుగోలు ధరలపై గుంటూరులో ఒప్పందం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 10

పుగాకు కొనుగోలు విషయమై ఉత్పత్తిదార్లకూ, కొనుగోలు దార్లకూ మధ్య నేడిక్కడ ఒప్పందం జరిగింది.

లండన్, జపాన్‌లకు పంపే పుగాకు (L.H) ధర క్వింటాలుకు రు. 450 నుండి రు. 550 వరకూ ఉండాలనీ

కమ్యూనిస్టు అభ్యర్థుల పరిచయాలు

శ్రీమతి

అరుట్ల కమలాదేవి

ఘనపురం నియోజకవర్గ

కమ్యూనిస్టు అభ్యర్థి

వరంగల్ జిల్లా ఘనపురం నియోజకవర్గంనుండి రాష్ట్ర మహిళా సమాఖ్య నాయకురాలు శ్రీమతి అరుట్ల కమలాదేవి పోటీ చేస్తున్నారు.

1920 లో నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా మంతపురి గ్రామంలో వీరు జన్మించారు. మెట్రిక్ వరకూ చదువుకున్నారు. విద్యాభ్యాసం పూర్తికాగానే శ్రీమతి కమలాదేవి కమ్యూనిస్టుపార్టీలో చేరారు. పూర్వపు నైజాం రాష్ట్రంలో ఆంధ్ర మహిళాసభ అర్గనైజరుగా పని చేశారు.

నిజాం పరిపాలనలో తెలంగాణా మహిళాలోకం గురౌతున్న అవమానాలకు అన్యాయాలకు, వ్యతిరేకంగా మనందు టితమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించుటలో శ్రీమతి కమలాదేవి అహర్నిశలూ కృషి చేశారు.

తెలంగాణా రైతాంగ పోరాటం పాయుధ స్వరూపం తీసుకున్న దశలో ముష్కరులైన రజాకారులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ప్రారంభమై దశలో, తెలంగాణాలో మహిళలను చైతన్యవంతులను గావించి యీ పోరాటంలో పాలుగొనివచ్చుటకు శ్రీమతి కమలాదేవి ఎంతో కృషి చేశారు.

తెలంగాణా సాయుధ పోరాటంలో శ్రీమతి కమలాదేవి స్వయంగా పాల్గొన్నారు. శ్రీమతి కమలాదేవి గర్భవతిగావుంటూ సాయుధ పోరాటంలో పాల్గొంటున్న దశలో సాయుధ రాజై వుండగా 1948 లో అరెస్టు కాబడి డిటెన్యూగా నిర్బంధింపబడ్డారు.

1951 లో జైలు నుండి విడుదల అయినతర్వాత 1952 జనవరి ఎన్నికల్లో అలేరు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి హైదరాబాదు శాసనసభకు ఎన్నికైనారు. తిరిగి 1957 - 1962 ఎన్నికల్లో కూడా అదే నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికైనారు.

1962 లో శాసనసభకు ఎన్నికైన తర్వాత శాసనసభలో ప్రతిపక్ష ఉప నాయకురాలుగా ఎన్నికైనారు. 1963 లో చైనా దురాక్రమణ జరిగిన సందర్భంలో అవిభక్త కమ్యూనిస్టుపార్టీ నాయకుల్ని అరెస్టుచేసిన సందర్భంలో కి నిలింపాటు శ్రీమతి కమలాదేవి శాసనసభలో ప్రతిపక్షనాయకురాలుగా పనిచేశారు.

1968 లో నల్గొండజిల్లాలో భయంకరమైన కరువుపరిస్థితులు ఏర్పడినపుడు జిల్లాలో రాష్ట్ర గవర్నరు పర్యటిస్తూ వుంటే, గవర్నరు ఎర్రబస్సుకే అడ్డుగా కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శన ఏర్పాటుచేసింది ఈ సందర్భంలో భువనగిరి తాలూకా యాదగిరి గుట్ట వద్ద బ్రహ్మాండమైన విరసన ప్రదర్శన ఏర్పాటుచేసి దానికి నాయకత్వం వహించి శ్రీమతి కమలాదేవి అరెస్టు అయ్యారు.

అదేవిధంగా అదనపు టాక్సు కిస్తు సత్యాగ్రహం సందర్భంలోనూ శ్రీమతి కమలాదేవి ఉద్యమం అగ్రభాగాన నిల్చి పోరాడారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఏప్రిల్ ప్రతి ఉద్యమంలోనూ శ్రీమతి కమలాదేవి చురుకుతో పనిచేస్తూవున్నారు.

1967 ఎన్నికలలో శ్రీమతి కమలాదేవి పోటి చేయలేదు. ప్రస్తుతం శ్రీమతి కమలాదేవి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలుగానూ, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యురాలుగానూ వున్నారు.

శ్రీ వి. కె.

ఆదినారాయణరెడ్డి

గుత్తి నియోజకవర్గ

కమ్యూనిస్టు అభ్యర్థి

అనంతపురం జిల్లా గుత్తి నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ఆ జిల్లాలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులలో ఒకరు.

శ్రీ ఆదినారాయణరెడ్డి పుట్టింది. భూస్వామ్య కుటుంబంలో అయినా తీవ్రమైన గ్రామీణ ప్రజల విముక్తికై అంకితం చేసిన త్యాగశీలి.

విద్యార్థి దశలో జాతీయోద్యమంచే ఉత్తేజితుడై క్రమంగా కమ్యూనిస్టు పార్టీవేపు ఆకర్షితులయ్యారు. కళాశాల వదిలిన తర్వాత తాడిపత్రి తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణానికి పూనుకొన్నారు.

అనంతపురం జిల్లాలో మొట్టమొదట వ్యవసాయ కార్మికసంఘాన్ని నెలకొల్పి వారి హక్కులకొరకు పోరాటాన్ని నిరు నిర్వహించారు.

1948 ప్రాంతంలో కమ్యూనిస్టులపై దారుణమైన నిర్బంధ నిరాశం అమలు జరుపుకున్న రోజుల్లో అజ్ఞాతవాసంలో వుంటూ స్వగ్రామమైన దీపలదిన్నెలో వ్యవసాయ కార్మికులను సంఘటిత పరిచారు.

ఇప్పటికీ స్థానికులకోసం, వ్యవసాయ కార్మికులు సాగించిన పోరాటం జిల్లాలో అనేక ప్రాంతాలలోని శ్రామిక ప్రజానీకం తెలిసినదిగా వుంది.

శ్రీ ఆదినారాయణరెడ్డి రైతులే కార్మికుల సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని గుత్తి నియోజకవర్గ రైతుల కేంద్రాలలోనైనా కార్మికోద్యమాన్ని నిర్మించారు.

శ్రీ ఆదినారాయణరెడ్డి అజ్ఞాత వాసంలో వుండగానే అనంతపురం జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా ఎన్నికై తరువాత అనేక సంవత్సరాలు అవిరళ కృషి సాగించారు.

4 సంవత్సరాలపాటు అజ్ఞాత వాసంలో ఆరోగ్యం దెబ్బతిన్నప్పటికీ లెక్కచేయకుండా 1952 లో ఎన్నికలలో జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనరుగా ప్రముఖ పాత్ర వహించారు.

1952 ఎన్నికలలో గుత్తి నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనారు.

శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత ప్రజా ఉద్యమాలను, శాసనసభ కార్యకలాపాలను సమన్వయం పరిచి మంచి దిట్టగా పేరు ప్రతిష్ఠలు గడించిన ప్రజా నేతలలో,

ఉక్కు ఆంధ్రోద్యమ సందర్భంలో ప్రజల్ని వైపుకి నిరసనగా తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

ప్రస్తుతం వీరు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు.

శ్రీ సామినేని రామారావు

జగ్గయ్యపేట నియోజకవర్గ

కమ్యూనిస్టు అభ్యర్థి

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థి పోటీగా చేస్తున్న శ్రీ సామినేని రామారావు విద్యార్థి దశ నుండి ప్రజా ఉద్యమాలలో పాల్గొంటూ ప్రజా సమస్యలకు పాటుపడుతూ యువకుడు.

శ్రీ రామారావు 1942 లో జన్మించారు. 1951 లో జగ్గయ్యపేట తాలూకా ఎత్తుగుడు హైస్కూలులో తరగతి చదువుతూ అనేక విద్యార్థి సమస్యలను తీసుకొని పనిచేశారు.

1960-64 సంవత్సరాల మధ్య కాలములో విజయవాడ ప్రభుత్వ కళాశాలలో బి. కాం. చదువుతూ, అనేక విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించారు. 1961 లో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో డిటెన్షన్‌కు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థి పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు.

1961 - 64 సంవత్సరాలలో విజయవాడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులుగానూ రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులుగానూ ఎంతో చురుకైన కార్యకర్తగా జరిగిన పోరాటంలో విజయవాడ పట్టణంలోనేగాక ఆంధ్ర విశ్వ విద్యాలయ కళాశాల విద్యార్థులకు నాయకత్వం వహించారు. ఈ పోరాటంలో పోలీసుల లాఠీఛార్జీకూడా లెక్కచేయకపోవటంలో పాల్గొని ఉద్యమ విజయానికి కీలకమైన పాత్ర వహించారు.

చదువుకి వారలేక విద్యార్థి ప్రభుత్వ దళంలోకూడా వెళ్ళి అక్కడి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రివద్ద జరిగిన హామీ పొంది తిరిగి వచ్చారు.

విద్యార్థి దశలో ఉక్కు ప్రజాఉద్యమాలలో పాల్గొనటమే గాకుండా మంచి అథ్లెటుగా పేరుపొందారు. హైస్కూలు, కళాశాలల్లో కూడా అటలకు కెప్టెన్‌గా ఎన్నికైనారు.

1965 నుండి నందిగామ తాలూకా యువజన సంఘాధ్యక్షులుగా వుంటూ 1966 లో ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమానికి నందిగామ తాలూకాలోని యువజన విద్యార్థులను సమీకరించారు.

1969 లో వీరు కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం స్వీకరించారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఉద్యమాన్ని అమలు జరుపుటలో ముందుంటున్నారు.

1967 లో నందిగామ తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శిగా 1971 లో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగానూ, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యుడుగానూ ఎన్నికైనారు.

నందిగామ తాలూకాలో సాగే అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించుతున్నారు. 1964 లో అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో విద్యార్థిగా వుంటూనే విజయవాడలో తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం చేసి అరెస్టుఅయ్యారు. అలాగే స్వర్ణకారుల ఉద్యమాన్ని బలపరుస్తూ నందిగామ తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేసి మరల అరెస్టు కాబడ్డారు.

1970 లో జరిగిన బూతు కమిటీల సమయంలో నందిగామ తాలూకా జర్నలిస్టు సెంటర్లో బూములు ఆక్రమించే కార్యక్రమానికి నాయకత్వం వహించి తిరిగి అరెస్టు కాబడ్డారు.

1969 లో నందిగామ తాలూకా భూమి తనఖాదారులు రైతులకుగా ఎన్నికైనారు. సామాన్య రైతులు, వ్యవసాయ కూలీలు సత్రమంగా యిచ్చేందుకు ప్రత్యేక కృషి చేశారు. అలాగే ఉపాధి సందర్భంలోను వర్షాలు లేక తాలూకాలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రభుత్వం నుండి తాలూకా ప్రజలకు సహాయ కార్యక్రమాలు అందుటకు శ్రీ రామారావు అవిరళమైన కృషిచేశారు.

అభ్యర్థులకు సూచన

ఇంతవరకు కాస్తు పైజా పోటో సంక్షిప్త జీవితచరిత్ర సంపాదించి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు - కమ్యూనిస్టుపార్టీ బలపరచే ఇండిపెండెంట్లు వెంటనే విశాలాంధ్ర కార్యాలయానికి పంపగోర్తాం.

— సంపాదకుడు

పగటివేషం

(జంతర పెట్టె పాటువలె)

—కిరీటి

నిన్నటిదాకా సిండికేటురా
సొతాగ సూసే సొతంత్రేటురా
కొత్త కాంగ్రెసూ కోకలు జుట్టి
సోషలిజం తావళములు బట్టి
ఓట్లకోసమై వొచ్చాడన్నా
పగటి వేషమూ చూడరనాన్నా.

పొట్టలోన పర్మిట్ల పుట్టలు
రట్టుగాని రతనాల గుట్టలు
కోటి నిధులపై గుత్త పట్టులు
చీకటి అంగడి చీడ తట్టలు
ఓట్ల కోసమై వొచ్చాడన్నా
పగటివేషము చూడర నాన్నా.

బీదా బిక్కిని గోదలకన్నా
నీచం చేసిన దోస్తుడు నిలువున దోస్తుడు
బలిసినవోళ్ళకు పట్టంకట్టడు
మొత్తరుపులకు మెత్తపరుస్తడు
ఓట్లకోసమై వొచ్చాడన్నా
పగటివేషమూ చూడరనాన్నా.

భూసంస్కరణల బూడిద చల్లీ
బంజరు భూముల మాయం చేస్తడు
మిగులు భూములను మింగి తేన్పుతడు
జంతర మంతర జాలం చేస్తడు.
ఓట్లకోసమై వొచ్చాడన్నా
పగటివేషమూ చూడర నాన్నా.

కూటిమాట యిపుడెందుకు కానీ
వోటుకు దేరం చేద్దామంటడు
వలలో పడితే వొడిసి పట్టుకుని
బతుకంతా నిను దానిన చేస్తడు
ఓట్లకోసమై వొచ్చాడన్నా
పగటివేషమూ చూడర నాన్నా.

దోపిడీకి గురౌతున్న పుగాకు రైతాంగం

(4 వ పేజీ తరువాయి)

ప్రాంతంలోనూ ప్రతిసంవత్సరం పెరిగింది.

ఐ. యల్. టి. డి దోపిడీ పద్ధతులు

ఇన్ని సార్లు దాదాపుగా రైతు పొగాకు కండి పైనే నాణ్యతలేదు అని ఐ. యల్. టి. డి. కంపెనీ కొన్నిచోట్ల ఫ్లాట్ పారం మూసివేసి పొగాకు కొనము అని అంటున్నాడు నాణ్యతంటే ఏమిటి అయ్యోలాండ్, పాకిస్తాన్ ఫిలిప్పైన్స్‌లో ఇండో పొగాకు యొక్క నాణ్యత ఏ విధంగా మన పొగాకు కంటే అధికం? అమెరికాలో తెల్ల పొగాకు తయిటి పొగాకు, కాని పొగాకు లేదా? ఒకప్పుడు వీరు కుండ పొగాకు వనికిరాదని, వద్దుమాను పొగాకు వనికి రాదని డిపోలు కట్టేసి మళ్ళీ 69, 70 సంవత్సరంలో వరి పోసు ఉత్పత్తి లేనందువల్ల ఆ పొగాకు ఐ. యల్. టి. డి. కొనలేదా? 71 వ సంవత్సరంలో పిడుగుట్ట పొగాకు కొనమని తాము కాకుండా తన మద్దతు దారులతో బోకడరకు కొనిపించి ఆ పొగాకును ఐ. యల్. టి. డి. కొనలేదా?

1970 లో ఇండియా ఆదాయ కంపెనీ ఉత్పత్తిని పెంచుకొనుటకు, స్థానిక వ్యాపారస్తుల మద్దతును సంపాదించుటకు వారి దగ్గరనుండి 3 సంవత్సరాలనుండి అమ్ముడు పోకుండా మిగిలిపోయిన పుగాకును (దీనిలో కొంత ఐ. యల్. టి. డి. తమకు సరైనది కాదని చెప్పుచేయటం జరిగినదని గత సంవత్సరం ఈ విధంగా ఐ. యల్. టి. డి. చేయుటకు, తమ మద్దతుదారు మార్కెట్‌లో పోకర్ కొనుగోలు చేయుటకై వీరు అల్పాదరపన్నుమాన. ఈ సంవత్సరం ఐ. యల్. టి. డి. తన మద్దతువారికు 4 వేల బస్తాల పొగాకు అర్థర్ల నిచ్చినట్లు తెలుస్తుంది. అంతమేకనే కాకు తమ్ముడగా కొని తమ్ముడు వరకు తన మద్దతు దార్లచే కొనిపించి తమకు కావలసిన ఎక్కువ వారినుండి తీసుకోవడమనే క్షుద్ర ఉత్పన్నపేదు. దీనివలన రైతులు ఎంత గానో నష్టపడే ప్రమాదముంది.

పొగాకు ఉత్పత్తి ఖర్చులు : హెక్టేరుకు

	1964/65	65/66	66/67	67/68	68/69	69/70	70-71	71/72
	రు. పై.							
1) ఎరువు (నైట్రోజన్) తోలకం, చల్లుటతో (Farm yard)	112.50	112.50	125.00	125.00	137.50	137.50	175.00	187.50
2) రసాయనపు ఎరువు తొలకం, చల్లటంతో	137.50	150.00	187.50	187.50	212.50	212.50	250.00	250.50
3) క్రిమి సంహారక మందులు	25.00	25.00	20.00	37.50	37.50	25.00	50.00	50.00
4) వ్యవసాయం, 5 బాళ్ళు గొర్రు అచ్చు తోలకం, పైపాలు	162.50	175.00	240.00	240.00	250.00	250.00	250.00	300.00
5) నాట (7500 మొక్కలు)	137.50	113.50	225.00	187.50	237.50	113.50	87.50	87.50
6) నాట్లు	37.50	37.50	37.50	50.00	60.00	60.00	75.00	87.50
7) మొక్కలను ఎత్తుట (Lighting the plants)	10.00	10.00	10.00	15.00	15.00	15.00	20.00	20.00
8) మట్టి పీకటం	30.00	30.00	37.50	37.50	45.00	45.00	45.00	50.00
9) కొమ్మ కొట్టడం, పీక తీయడం 2 సార్లు కలుపు 3 తడవలు	52.50	52.50	60.00	60.00	75.00	75.00	75.00	100.00
10) ఆకు విరుపు, అల్లకం, వ్యారమును ఎక్కించడం వ్యారైన ఆకు వ్యారమునుండి దింపటం	87.50	87.50	112.50	125.00	125.00	125.00	150.00	175.00
11) పచ్చిఆకు తోలకం, చేమనుండి వ్యారమును	30.00	30.00	30.00	40.00	40.00	60.00	60.00	60.00
12) క్యూరింగు:								
i బొగ్గు 1½ టన్నులు తోలకంతో సహా	200.00	237.50	262.50	275.00	312.50	337.50	375.50	415.50 & 562.50
ii పైపిమీద క్యూరర్	70.00	87.50	94.00	100.00	100.00	112.50	112.50	125.50
iii వ్యారన్ గొట్టములు బాగుచేయుట, పైపిబాక్స్ మొ॥	70.00	70.00	70.00	70.00	70.00	87.50	100.00	100.00
iv ఆకు అల్లకం బద్దలు, పోయినవి చేయటం	20.00	20.00	20.00	20.00	20.00	22.50	22.50	25.00
v వ్యారన్ బాయిలు, దామాషాగా	112.50	112.50	112.50	112.50	112.50	87.50	112.50	112.50
vi అల్లకానికి పురికొస	30.00	30.00	30.00	30.00	30.00	47.50	47.50	47.50
13) వ్యాటరీలు, కిరసనీ బూడి వగైరా	10.00	10.00	10.00	10.00	12.50	15.00	17.50	17.50
14) గ్రేడింగు	37.50	37.50	37.50	37.50	37.50	37.50	50.00	50.00
15) చెక్కలు కట్టటకు ఎట్టలకొస	7.50	10.00	11.25	11.25	11.25	11.25	12.50	15.00
16) పాకలు వంచిక్కు	62.50	62.50	62.50	62.50	75.00	87.50	87.50	100.00
17) వరదాలు	17.50	17.50	17.50	17.50	22.50	22.50	30.00	30.00
18) చెక్కలు కట్టటకు	14.00	14.00	14.00	17.50	17.50	21.00	21.00	21.00
19) మండె పేయటం, తిరగపేయటం	12.50	12.50	12.50	12.50	12.50	17.50	17.50	25.00
20) కర్రలు దూయటం	—	—	—	—	—	—	—	12.50
21) చెక్కలు తోలకం	25.00	25.00	30.00	30.00	30.00	30.00	35.00	40.00
22) పెట్టుబడిమీద వడ్డీ 100 కు 2.00 1000 రూ. 6 నెలలకు బ్యాంకువడ్డీ 10% చొ॥ 6 నెలలకు	120.00	120.00	120.00	120.00	420.00	100.00	100.00	100.00
	1631.50	1800.00	1989.25	2051.25	2218.75	2145.75	2378.50	2604.00

మాజీ సైనికుల యెడలనిర్లక్ష్యం

ఎలూరు, ఫిబ్రవరి 7

దారతదేశంలో పాక్ దురాక్రమణ తిప్పి గొట్టబడటం, బంగ్లాదేశ్ విముక్తి తర్వాత మిలిటరీ సర్వీసులో ప్రాముఖ్యత పెరిగింది. ప్రజలు పైనికులను అభినందిస్తున్నారు.

ప్రభుత్వమూ పైనికులను ఇనిపరకంచే హెచ్చుగా అనుసరిస్తున్నట్లు వ్యక్తీకరణ వుతూ వుంది. యుద్ధంలో మృతిచెందిన వారిని స్మరించటం, వారి కుటుంబాలకు సహాయపడటం, వికలాంగులకు తగు ఉపాధి కల్పించడానికి ప్రయత్నం. ఇవన్నీ సంస్థలూ కృషి చేస్తున్నాయి. కాని మాజీ పైనికులు గోడు పట్టించుకొనే నాథుడు కల్పించటం లేదు.

ప్రభుత్వం స్థానికాధికారులు - మాజీ పైనికుల సంఘం కూడా వీరిమీద తగినంత అదరణమూ చూపించాలి. 21-63-77 నెంబరుగల రెజిమెంటులో సహాయకుడుగా పనిచేసి విధుల చేపట్టిన శ్రీ కె. నాగన్న (నెం. 216378) గత నెలరోజుల్లోదాదాపుగా ఉపాధికై ప్రభుత్వపు ఆఫీసులన్నీ ప్రదక్షిణం చేస్తూ, ప్రభుత్వంవారు అందజేసిన నాలుగు మెకర్స్ పుచ్చుకొని తిరగడంకంటే ఏ ఒక్క అధికారి ఈ విధానాన్ని కనికరించలేదు.

అధికారి ఎంప్లాయిమెంటు ఆఫీసు మాకు ప్రకారం స్థాని కాలవారికై దేవస్థానం, ఏ. డబ్లు. డి, డ్రైనేజీ, కో ఆపరేటివ్ సి. యస్. ఆర్. ఆఫీసులకెళ్ళి ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. కాని ఉద్యోగం దొరకలేదు. అతని కుటుంబం కడుపు కాడి పోతూవుంది.

ఎంప్లాయిమెంట్ ఆఫీసుతో నిమిత్తం లేకుండా పై ఆఫీసుల్లో మాగ్గురు కొలదారులను నియమించుకొన్నారు. కాబట్టి వారికి మాత్రం పనుల్కి లభించింది.

ఆకాశవాణి

ఆదివారం ఫిబ్రవరి 13

శక 1893 * మాఘ 24

విజయవాడ

357.1 మీ. [840 కిలోసైకిళ్లు]

ఉదయం: 5.55 వందేమాతరం, భక్తి సంగీతం: ప్రసార విశేషాలు: 6.02 అం. వా: 6.01 భక్తిరంజని. మోక్షగుండ రామయ్య కీర్తనలు: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 పొలం పనులు: 6.55 దేశభక్తి గీతాలు: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె. వా: 7.15 సంగీత కచేరి - వీణ్యుల్లకు: 7.30 అమర వాణి: 7.45 హిందీ పాఠం: 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 బొమ్మరిల్లు: 9.00 హిం. వా: 9.02 అం. వా: 9.04 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 వనితా సదనం: 1.20 చిత్ర తరంగిణి: 1.30 రంగవల్లి: 1.59 వాతావరణమూచన: 2.00 అం. వా: 2.10 మాధ్యందిన తరంగం: 3.10 జ్యోతిష తరణం: 4.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 హైదరాబాద్ వలె: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 కవితా. బుర్రకథ: 6.25 వ్యవసాయదారులకు: 6.30 కవితా. బుర్రకథ: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె. వా: 7.15 సంగీత పాటలు 7.45 యువ భారతి: 8.30 వరవినోదిని - సమస్యా పూరణం: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 హై. తెలి: 10.04 హైదరాబాద్ వలె. 10.30 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఏ)

405.4 మీ [740. కిలోసైకిళ్లు]

ఉదయం: 6.00 వందేమాతరం. 6.02 అం. వా: 6.01 మంగళధ్వని. కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 గ్రామీణ: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె. వా: 7.15 సంగీత కచేరి: 7.30 అమరవాణి: 7.45 లలిత సంగీతం: 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.21 స్తుతిమాల. 8.30 తుంగభద్రేశ్వర విలాసాలు: 9.30 చిత్ర మాలిక: 10.00 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 వాద్యగోష్ఠి: 1.30 రంగవల్లి: 1.59 వాతావరణమూచన: 2.00 అం. వా: 2.10 దాసానోదాసు: 3.02 అం. వా: 3.04 విశ్వ సంగీతం: 3.10 వి. వలె: 4.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 గ్రామీణ: 5.55 ప్రసార విశేషాలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా. 6.25 వ్యవసాయదారులకు: 6.30 గ్రామీణులకు: 7.00 అనగ అనగ. కథావళి: 7.05 తె. వా: 7.15 ఇబ్రా వాకిలి: 7.30 చిత్రమాలిక: 8.00 అనుకొన్నంత లేదిక కాదు ఉద్యోగ వర్తమానం: 8.10 ఈమధ్యపాటలు: 8.15 చిత్రమాలిక: 8.30 సమస్యాపూరణం: 8.45 లలిత సంగీతం: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 రాగం. తానం. పల్లవి: 10.00 ధ్యానగీతి: 10.30 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

217.4 మీ. [1380 కిలోసైకిళ్లు]

ఉదయం: 6.30 వందేమాతరం, 6.40 ఈశ్వర అల్లా తేరేనాం: 7.00 హిం. వా: 7.02 విశ్వ సంగీతం: 7.05 రేడియో కళాకారులు: 7.30 నేటికార్యక్రమం: 7.31 కర్ణాటక సంగీతం: 7.50 ఆంగ్లం, 8.00 పిల్లగానే: 8.20 జీవన తరంగాలు పిక్చర్ నాటిక 8.50 ఉ. వా, 9.00 మహిళ: 9.30 బధ్రోంచేదేమే: 10.0 హిం. వా: 10.02 ఎమ్. ఎస్. పెంపే: 11.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.01 వేణువు: 2.10 హిం. వా: 2.20 పెన్నాచ్ (ఉర్దూ): 2.30 అన్నాదియం: 3.03 హిం. వా: 3.02 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.30 హిందూస్థానీ సంగీతం: 6.45 చిత్రమాలిక: 6.05 హిం. వా, 6.10 ఇంద్రధనుస్సు: 6.40 పాశ్చాత్య సంగీతం 7.00 హిం. వా: 7.02 నేటి కార్యక్రమం: 7.05 జానపద గేయాలు: 7.20 ఉర్దూలో మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. [1420 కిలోసైకిళ్లు]

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ ధ్వని: 7.02 అం. వా. 7.04 విశ్వ సంగీతం 7.05 తె. వా: 7.15 ఈ వార్తలు: 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 అభిమానులు: 9.05 ప్రసార సమాప్తి.

11.01 కళాసంగీతం: 11.32 హలో మేరీ: 12.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 తె. వా: 12.40 వాద్య సంగీతం: 12.50 లలిత సంగీతపాఠం: 1.00 కార్యక్రమ వివరణ: 1.02 అం. వా: 1.04 పాశ్చాత్య సంగీతం: 1.30 అఖిలభారత నాటక కార్యక్రమం: 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం: 6.00 అం. వా: 6.05 కార్యక్రమ వివరణ: 6.30 ఎస్. జానకి సంధర: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె. వా: 7.15 ఇంపుగా భారతం: 8.02 అం. వా: 8.04 ఇంపు భారతం: 8.15 పాశ్చాత్య సంగీతం: 8.45 హిం: వా: 9.00 అం. వా: 9.15 స్పాట్ లైట్: 9.30 కరెంట్ అఫైర్స్: 10.00 పాశ్చాత్య సంగీతం: 11.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

SOVIET LITERATURE

(Monthly) No. 3, 1972

The English edition of Soviet Literature for March 1972 will be similar to previous issues in that it will contain some of the best works of Soviet authors, poets and critics. Yet it will be altogether a special issue, quite different from earlier issues, for it will be devoted to a single theme - India - Soviet literary links.

Ilya Ehrenburg, Anuar Alimzhanov, Yanka Brylj, Eduardas Miezhelaitis, Rasul Gamzatov and Robert Rozhdestvensky - these are a few of the writers whose works will appear in the March issue.

We shall give detailed information about the way India's national languages are being studied in the Soviet republics, about who is studying, translating and publishing the works of ancient and modern Indian literature, and where and how this is being done. We shall also tell of the most interesting thing of all - the reaction of Soviet critics and the public in general.

In the March issue we plan to publish interviews with the Soviet writers Nikolai Tikhonov and Chinghiz Aitmatov and the science fiction writer Ivan Yefremov, articles by Krishan Chander, Bisham Sahni, Mohan Rakesh and other Indian authors and critics, and also all kinds of information, interesting literary documents, reviews and bibliographies - in fact a kind of "Indian in Soviet Literature." There will be plenty of black-and-white illustrations and colour plates.

	One Year 7-00
Book Your Order Now	Two Year 11-00
With Authorised Dealers	Three Year 14-00
	Single Copy 1-00

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road — Vijayawada-2.
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar - Hyderabad.

ADMARK

విశాలాంధ్ర

1972 ఫిబ్రవరి 12 శనివారం

పుగాకు రైతుల సమస్య: ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

రైతు "అమ్మబోతే అడవి-కొనబోతే కొరివి" అన్న సామెతను ప్రభుత్వం అక్షరాలా నేడు పుగాకు రైతాంగంపట్ల అనుసరించుతూంది.

ఉత్పత్తి ఖర్చులు ఎంతో ఎక్కువగా పెరిగిపోయి వేల కొలది రూపాయలు పెట్టుబడిపెట్టి పంట పండించిన రైతులు తమ పొగాకును అమ్మజూపితే పొగాకు వ్యాపారుల సంఘ నిర్ణయం ప్రకారం గత సంవత్సరం క్వింటాల్ రు. 550/- లకు కొన్న పుగాకు రు. 400/- నుండి రు. 200 లోపున కొంటామని అనడంతో రైతాంగంలో తీవ్రాందోళన వ్యాపించింది.

కంపెనీ ఫ్లాట్ ఫారంకు రైతులు తెచ్చిన బేళ్లలో నాల్గవ వంతుకు మాత్రమే ఈ తక్కువ ధర నైనా వేసి ముగిలిన వాటిని వెనక్కు కొట్లడం జరుగుతూంది.

అనేకచోట్ల మూడవ క్యూరింగ్ తరువాత తమ డిపోలను తాత్కాలికంగా తెరచి ఐ యల్. టి. డి తదితర గుత్త కంపెనీలు వెంటనే మూసి వేయడం, చాలా కంపెనీలు కొనుగోలు ప్రారంభించకపోవడం చూస్తే రైతాంగాన్ని అన్యాయం చేసి కారుచౌకగా వారి సరకును కాజేయడానికి వ్యాపారస్తులు ఈ ఎత్తు ఎడ అవలంబించారని వేరుగా చెప్పనక్కరలేదు.

సరైన గిట్టుబాటు ధర లభించకుండా రైతాంగానికి ఇంతి దారుణమైన అన్యాయం జరుగుతూంటే పొగాకు విడుదల కాళ, ఖర్చులకు. క్యూరింగ్‌కు కార్మికులకు ఇవ్వడానికి చేతిలో డబ్బు లేక నానా యిబ్బందులుపడుతుంటే ప్రభుత్వం ఇంతవరకు ఏ మాత్రం పట్టించుకోలేదంటే రైతాంగం పట్ల ఈ ప్రభుత్వం ఎంత దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదో స్పష్టమవుతుంది.

గుత్త కంపెనీల దోపిడి విధానాలకు నిరసనగా. ప్రభుత్వ అలక్ష్య వైఖరికి తీవ్ర అసమ్మతిగా గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట తదితర ప్రాంతాల్లో వేలాది రైతులు వీధులలోకి వచ్చి ప్రదర్శనలు చేస్తున్నారంటే రైతాంగంలో ఎంత అసంతృప్తి పెల్లుబుకుతున్నదో విదితమవుతూంది.

పుగాకు పరిశేమ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన వ్యాపార పంటలలో ఒకటి. ఏటా రు. 70 కోట్ల కిమ్మతుగల పంట పండించ బడుతూంది. రు. 30 కోట్ల విదేశీ మారకం దీనివల్ల లభిస్తుంది. సాలీనా రు. 210 కోట్ల ఎక్సైజు సుంకం కేంద్ర ప్రభుత్వానికి వస్తుంది. లక్షలమంది రైతాంగానికి కార్మికులకు ఇదిజీవనోపాధి.

పంట పండించే రైతాంగానికి స్థిరమైన గిట్టుబాటు ధరను గ్యారంటీ చేయాలని. నికరమైన మార్కెట్లును ఏర్పరచాలనీ రైతాంగం, కార్మికులు కమ్యూనిస్టుపార్టీ తదితరపక్షాలు చాలా కాలంగా ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై నిర్దిష్టచర్య తీసుకోవడంలేదు రైతాంగాన్ని గుత్తకంపెనీల దయాదాక్షిణ్యాలకే వదలి పెడుతున్నారు.

ఏయేదేశాలు ఎంత సరకు ఖరీదు చేసే అవకాశం ఉన్నదీ ప్రభుత్వం ఆయాదేశాల్లో మన వాణిజ్య కమిషన్ల ద్వారా వ్యాపార ఒడంబడికలు చేసుకుని ఆ ఒడంబడిక రేట్లను బట్టి వ్యాపారం ఖర్చులను దృష్టిలో పెట్టుకొని న్యాయసమ్మతమైన లాభం మిగిల్చి మిగిలినది రైతాంగానికి లభించేటట్లు చూడాలి.

పొగాకును నాలుగైదు స్టాండర్డు గ్రేడ్లుగా విభజించి వాటికి కనీసరేటు నిర్ణయించాలి. ఈ రేట్లు అమలు జరిగేటట్లు చేయాలి.

ఈ ధరలు ఆచరణలో అమలు జరగాలంటే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ విధిగా మార్కెట్లు ప్రవేశించాలి

రైతులకు సీజనులో బ్యాంకుల నుండి పరవతి సౌకర్యం, నిర్ణీత ధరలకు బొగ్గు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, బ్యారన్ సామాగ్రి లభింపజేయాలి.

ఈ సమస్యపై రైతు వ్యాపార ప్రతినిధులతో ఒక పోగాకుబోర్డు ఏర్పరచినప్పుడే ఎప్పటికప్పుడు తగు అజమాయిషీ చేయడానికి వీలవుతుంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు రైతుల సమస్యపై ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే జోక్యం కల్గించుకొని రైతాంగానికి తగు న్యాయం చేకూర్చడం అవసరం.

తాజా వార్తల ననుసరించి, పుగాకు ధర క్వింటాల్‌కు 450 నుండి 550 రూపాయల వరకు ఇచ్చే పద్ధతిలో పొగాకు రైతులకు, వ్యాపారస్తులకు ఒక ఒప్పందం కుదిరిందని తెలుస్తున్నది. సమైక్య ఆందోళన ద్వారా ఈ విజయాన్ని సాధించిన పుగాకు రైతాంగాన్ని అభినందిస్తున్నాము.

ఒంగోలు పటణ కమ్యూనిస్టుపార్టీ విద్యార్థి శాఖ

ఒంగోలు, ఫిబ్రవరి 10

పట్టణ కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి శాఖ 14 మంది సభ్యులతో శ్రీరామమూర్తి కార్యదర్శిగా యీ నెల 1వ తేదీన స్థానంలోనడింది. శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతాలు, కమ్యూనిస్టు ప్రసంగించారు. శ్రీ నాళాని వెంకటస్వామి ప్రసంగం అనంతరం, సభ్యులు ప్రమాణ స్వీకారంచేశారు.

పశ్చిమ గోదావరి ఆర్. టి. సి. బ్రాంచి కౌన్సిల్ సమావేశం

నర్సాపురం, ఫిబ్రవరి 10

పశ్చిమ గోదావరి ఆర్. టి. సి బ్రాంచ్ కౌన్సిల్ సమావేశం శ్రీ కాన లక్ష్మణరావు అధ్యక్షతన యీనెల 2 వ తేదీన నర్సాపురంలో జరిగింది. శ్రీయుతులు కవర్టీ. వై. వి. రావు, మారెళ్ళ సర్వింహారావు కార్యదర్శి సమావేశం నూతన వేతన స్కేళ్లు ఏర్పాటుచేయడం, సభ్యులు ప్రమాణ స్వీకారంచేశారు. బోనస్సు విషయాన్ని చర్చించారు.

గుత్తసంస్థల దోపిడీకి గురౌతున్న పుగాకు రైతాంగం

శ్రీయం.పార్థసారథి

ఆంధ్రదేశంలో వ్యవసాయ పంటలలో గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కృష్ణా ఉభయ గోదావరులు, ఖమ్మం, వరంగల్లు జిల్లాలలో ముఖ్యమైన వ్యాపారపంట బ్యారన్ పుగాకు అనేది అందరికీ తెలిసినదే. ఈ జిల్లాలలో సగటున లక్ష ఎరవై వేల హెక్టార్లలో యీ పంట పండించబడుతోంది. సగటు పండించే పొలం విస్తీర్ణము 3 హెక్టార్లలో వున్నది. దీనిమీద సుమారు 50వేల కుటుంబాలు పుగాకు పండించటంలోపాల్గొంటున్నారు. ఇదిగాకవ్యవసాయ కూలీలు 5 లక్షలమంది దీనివల్ల కొన్నినెలలు జీవనోపాధి కల్గి వున్నారు. వీరుగాక ఒక లక్ష యిదువది వేలమంది గ్రేడింగ్ కూలీలు, యిరువదివేలమంది గుమాస్తాలు, పేపర్లు మొదలగువారు ఉపాధి కల్గి వున్నారు.

ఈపుగాకు పండటవల్ల ఆంధ్రదేశంలోఏటా దెబ్బదికోట్ల రూపాయల వ్యవసాయ సంపద పెంపొందింపబడుతుంది. మువ్వదికోట్ల రూపాయలు విదేశీమారకం సంపాదింపబడమేగాక. సుమారు 210 కోట్ల ఎక్సైజ్ సుంకము, 34 కోట్ల ఎక్స్‌పోర్టు సుంకము వసూలు అవుతోంది.

ఇంత ప్రాముఖ్యంగల ఈ వ్యాపారం అన్యాయమైన గిట్టుబాటు ధర వచ్చే పద్ధతిలో లేదు. ఈ పంట పండించటానికి హెక్టారుకు ప్రస్తుతం 2,500 రూపాయల దాకా పెట్టుబడి పెట్టవలసి వస్తోంది. ఆ పెట్టిన పెట్టుబడి వస్తుందా రాదా అని చివరిదాకా అనుమానమే. పంట ఎక్కువ పండితే మొదటి రోజునుంచి ధరతగ్గుతుంది. తక్కువ పండితే నెల రోజుల తరువాత నుంచి ధర పడిపోవటం సంభవిస్తోంది. ధర నిర్ణయం. మార్కెట్టు పోకడ, విదేశీ గుత్త పెట్టుబడి సంస్థ ఐ.టి.సి, ఎల్. టి. డి, దయాదర్మంమీద ఆధారపడి వుంటుంది. స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు అయినా దేశంయొక్క స్థితి యింత దౌర్భాగ్యంగా వుంది.

1966 నుంచి ఈ సంవత్సరం వరకు చూసుకుంటే ధరల పెరుగుదలవలన పొగాకు ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాని దానికి తగ్గ పెరుగుదల పుగాకు అమ్మకం రేట్లో రావటంలేదు. ఇది రైతుకు మాత్రమే జరుగుతోంది. వ్యాపారస్తుడు ఉత్పత్తి ఖర్చులు పెచ్చు అవుతున్నాయని కనీసం ఏగుమతి ధరని తరచుగవర్నమెంటుచేత పెంపొందించుకుంటున్నాడు.

రైతు కన్యాయం చేస్తున్న గుత్త సంస్థలు

ఆ ధర పెంచినప్పటికి రైతుకుమాత్రం ధర పెంపుదల ఏమీ రావడంలేదు. 1971 లో రైతుకు ఉత్పత్తిఖర్చులు పెరుగుతున్నాయని, ఆ క్రితం సంవత్సరం వున్న కనీసం ఎక్స్‌పోర్టు ధరను పెంపొందించమని ఉదాకో ఎక్స్‌పోర్టు కమీషన్ ద్వారా అర్థించి పెంపును సంపాదించాడు. కాని రైతుకు మాత్రం క్రితం సంవత్సరం ధరలే యిచ్చారు. పై పెచ్చు నీజన్‌కు యిచ్చిన సగటు ధర ఆ క్రితం సంవత్సరం కంటే తక్కువ యిచ్చారు. ఈ విధంగా చేయడానికి విదేశీ గుత్త సంస్థ దాదుదైన ఐ. ఎల్. టి. డి. వచ్చిన దుష్టఎన్నాగము. యీ ఐ.ఎల్.టి.డి తనకు మద్దతు సంపాయించుకోవడంకోసం పాతికమంది వ్యాపారస్తులను దగ్గరకు తీసి వాళ్ళకు అర్థరు యివ్వడమే కాకుండా, వాళ్ళకు కొన్ని ప్రదేశాలు గుత్తాధిపత్యంగా కేటాయించి, అక్కడి యింకెవ్వరూ కొనకుండా తన కాబేదారులే కొనేటట్లు చేసి, తాను కొనకుండా ఆ ప్లాటుఫారం మూసివేసి అక్కడి రైతుకు గిట్టుబాటు ధరరాకుండా చేసింది. ఈ ఐ. ఎల్. టి. డి. "తెల్లదొరల" ఆధ్వర్యంలో వున్నంతవరకూ ఒక రిద్దరు స్థానిక రాక్షసి నాయకులను పట్టుకొని, వాళ్ళకు కొన్ని అర్థర్లు యిచ్చి వాళ్ళ మద్దతు సంపాయిస్తుండేది. అది ఎక్కువగా నాటుపుగాకులోను, కొనుగోలులోను, ఎగుమతి దొరపుగాకు కొనుగోలులను అవలంబించేది. నాటుపుగాకు కొనుగోలులో పంట అధికంగా వున్నదని తెలిస్తే ఒక రెండు నెలలపాటు తన ప్లాట్‌ఫారంలో కొనుగోలు సాగించి, అంతటితో, ప్లాట్ ఫారంకట్టేసి సీజను ఆఖరికి తన మద్దతు రాజకీయనాయకులకి అర్థరు యిచ్చి, చౌకగా కొనవంచి ఆయన దగ్గర్నుంచి కొంతలాభానికి తను కొంటూవుండేది. ఇది అవు దావకుండా సరిపోను మేతవేసి చివరి బొట్టువరకు పాలు పిండటం లాంటిది. కాని ఈనల్ల దొరల ఆధ్వర్యం వచ్చాక ఒకేసారి పొడుగుకోయడం జరిగింది. ఆ తెల్ల దొరలకే ప్రదుత్వం, ప్రజలు ఎమైనా అంటారని కొంత భయం వుండేది. ఈ నల్ల దొరలకు అటువంటి అర్థంకు లేవీ లేవు.

దేశం ఏమైనా, రైతు నాశనమైనా వీరికేం పట్టదు వారి ఉద్యోగం వారికివుంటే చాలు.

ఉత్పత్తి యిబ్బందులు

ఈ బ్యారన్ పుగాకు పండించడంలో అనేక సాధక బాధకా ఉన్నాయి. నాడు మళ్ళు పెట్టేదగ్గర్నుంచీ, మొలక పరిగా మొలుస్తుందా అని, తరువాత చివరిదాకా, పర్యంతమవుతుంటే కళ్ళిదోవటం జరుగుతూంది. సమయానికి ఎరువు కట్టలు దొరకకపోతే నాడు పరిగా పెరగదు. ఈ ఎరువుల్లో కూడా చివరిదిమైన కుంభకోణం దాగి వున్నది. ఈ ఎరువుల అమ్మకానికి కంపెనీలు వున్నాయి. వాళ్ళు దిగుమతి అయిన ఎరువులు. తర్వాత సల్ఫేట్, యూరా, ఫాస్ఫేట్ పొటాష్ ఎరువులను వివిధ పాళ్ళలో పొగాకు ఒక ప్రత్యేకమైన మిక్చరు తయారు చేస్తున్నామని చెప్తారు ఈ మిక్చర్ కనుక సరిగా పరిశీలించిచూస్తే ఎరువు పాలు 1 వంతు అయితే 2 వంతులు యిసుక, రాతిపొడి, మట్టి కలిసివుంటుంది. కొన్ని సమయాల్లో అమోనియం సల్ఫేట్‌లో నూరిన ఉప్పుకూడ కలిపారు.

ఈ ఎరువు వేయడం వలన పంట రాకపోవడం అటుంచి భూసారం పాడవుతుంది. ఈ ఎరువులు కొనడానికి కారణం రైతు దగ్గర సమయానికి డబ్బులేక ఈ వ్యాపారస్తుల చేతులలో అప్పుకోసం పడటం జరుగుతుంది, దాని వర్యవసానమే పై చెప్పిన ఎరువులనబడే మిశ్రమాలు రైతు నెత్తిన వేసుకోవటం జరుగుతుంది.

క్రిమి సంహారక ఔషధముల సమయములోకూడా ఎరువులకేం తీసిపోవడంలేదుఇవి సమయానికి దొరకవు. దొరికితే కల్తీ. వీటివి వుపయోగిస్తే ఆ పురుగులు దావవు అప్పుగా తీసుకొనడం వల్ల దర ఎక్కువ

బొగ్గు దర సంవత్సరం సంవత్సరం ఎక్కువగా పెరిగిపోతూ వుంది సమయానికి దొరకడంలేదు. రైతులు రోజులతరబడి బొగ్గు ఆఫీసుల వద్ద పడిగాపులు పడి చాలా చెప్పినంత దరకు తీసుకొని పోతారు. ఉన్న బొగ్గు అంటే, దిగుండి ముప్పాతిక తడిసి వుంటుంది. దాంట్లో బొగ్గు పొడి కూడా ఎక్కువపాలు వుంటుంది.

భూస్వాములకే బాంకు రుణాలు

వీటి అన్నింటికి కారణం రైతు సమయానికి సరిపడ పెట్టుబడి లేకపోవడం. 1969 వ సం॥ నుంచీ అన్ని బ్యాంకులు వ్యవసాయ ఋణంగ్రింద ఎకరానికి 500/- రూపాయలు చొప్పున పుగాకు పండికి సంవత్సరానికి 9 రూపాయల వడీతో అప్పిస్తున్నామని వాస్తవమే, కాని ఈ ఋణాలు అందరికీ అందడంలో లేవు పెద్ద భూస్వాములు ముందుగానే ఆ బ్యాంకు యివ్వతలచుకున్న మొత్తం ఋణంలో ఎక్కువభాగం స్వాహా చేస్తున్నారు.

మిగిలినది అప్పు తీసుకోవడంలో రైతులు హామీదార్లుగా పెద్ద పొగాకు వ్యాపారస్తులే. బొగ్గు, ఎరువుల వ్యాపారస్తులను, పెట్టుబడిలో రైతుకు చేతికి వచ్చిన ఎక్కువ భాగంలో ఈ కల్తీ ఎరువు సప్లయి క్రింద, పిచ్చికొంత బొగ్గు క్రింద పోతుంది. దీని వల్ల సన్నకారు రైతు మళ్ళీ మార్కెట్టులో రు. 2 నుంచి రు. 3 ల వడ్డీకి తీసుకోవడం జరుగుతూంది.

మరి కొందరు రైతులకు అన్ని అంతా కూడా దస్తా వేజులు పూర్వకల పేరుతో వుండుటవలన యీ రుణాలు పొందలేక పోతున్నారు కొందరు పెద్ద భూస్వాములు యీ ద్యాంకుల నుంచి తీసుకున్న అప్పులను వివరీతమైన వడ్డీకి సన్నకారు రైతులకు

(మిగతా 3వ పేజీలో)

కాంగ్రెస్ హయాములో ఆంధ్రప్రదేశ్ - 8

కాంగ్రెసు పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో అధ్వాన్నంగా వుండిన పంట "అవిసీడ్". అధికోత్పత్తి గొప్పగా జరిగింది "అక్రమార్జన, లంచగొండి తనాలు!"

ఇందుకు మంత్రివర్యులే బహిరంగా వరవడి దిద్దారు. యథారాజా తథా భృత్యాః. కనుక యథాశక్తి అన్ని స్థాయిల్లోను ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అక్రమార్జన విచ్చలవిడిగా వ్యాపించాయి. ఒక్క సహకార మార్కెటింగ్ రంగంలో ఒక్క ఏడాది సుమారు కోటిరూపాయలు గల్లంతు అయింది' సప్లయి పేరుతో జరిగిన ఆ గల్లంతులో ఎవరెవరి జేబుల్లోకి ఎంతెంతో అయిందో ఆ పెద్దమనుషులకే ఎరుక!

1969-70 లో వివిధ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో వచ్చిన నష్టాల వివరాలు

జిల్లా పేరు	వచ్చిన నష్టం రూ॥
శ్రీకాకుళం	5 లక్షలు
విశాఖపట్నం	14 "
తూర్పు గోదావరి	1 " 72 వేలు
పశ్చిమ గోదావరి	7 " 82 "
కృష్ణా	1 " 92 "
గుంటూరు	8 " 60 "
నెల్లూరు	" 85 వేలు
చిత్తూరు	" 41 "
కడప	19 " 53 "
అనంతపూర్	" 42 "
కర్నూలు	1 " 77 "
వరంగల్	15 " 52 "
ఖమ్మం	" 34 "
మెదక్	17 " 89 "

ఉద్యోగులంతా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి

కోర్కెల దినం సందర్భంగా గుంటూర్లో జరిగిన సభల్లో ప్రభుత్వోద్యోగుల నాయకుల పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 11

న్యాయమైన తమ కోర్కెల సాధనకు ఉద్యోగులంతా భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధం కావాలని కోర్కెల దినం సందర్భంగా గుంటూరులో జరిగిన సభల్లో ప్రభుత్వోద్యోగుల సంఘ నాయకులు పిలుపిచ్చారు.

ప్రభుత్వోద్యోగుల కోర్కెల దినం సందర్భంగా గుంటూరులో వివిధ తరగతులకు చెందిన ఉద్యోగులు తమ విధాన సమయంలో కలెక్టరేట్‌లోనూ, తాలూకా ఆఫీసువద్ద తమ కోర్కెలను వినిపిస్తూ ప్రదర్శనలు జరిపారు.

కలెక్టర్ ఆఫీసు వద్ద రాష్ట్ర యస్. జి. ఓ. సంఘ సంయుక్త అధ్యక్షులు శ్రీ డి. వెలుగొండయ్య, రాష్ట్ర కార్యదర్శి కమిటీ సభ్యులు శ్రీ జి. వి. రమణయ్య, తాలూకా ఆఫీసువద్ద జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ పై. కృష్ణమూర్తి, పట్టణ సంఘ కార్యదర్శి శ్రీ బి. చాందిరెడ్డి ఉద్యోగుల సమస్యలపై మాటాడుతూ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

ఎ. పి. టి. యు. సి కార్యదర్శి, గుంటూరు 1 నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మల్లయ్యలింగం ప్రసంగిస్తూ కాంగ్రెసు మెజారిటీవున్న ఆంధ్రప్రదేశ్ మున్నగు రాష్ట్రాలలో సంస్కరణలు జరగలేదనీ, మెజారిటీలేని కేరళ మున్నగు రాష్ట్రాలలోనే సంస్కరణలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అతివాద, ప్రగతిశీల శక్తులతో కూడిన ప్రతిపక్షం అవసరత ఎంతగానో వున్నదని పేర్కొన్నారు అందుకు జనవరి 18, స్వతంత్ర, సంయుక్త సోషలిస్టు పార్టీలు అర్హులేనని ఉద్ఘాటించారు.

ఎన్. జి. వో హోంలో

సాయంత్రం యన్. జి. వో హోంలో జరిగిన సభకు యన్. జి. వో. అసోసియేషన్ నడపణ బ్రాంచి అధ్యక్షులు శ్రీ జె. జకరయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె. మల్లయ్యలింగం మాట్లాడుతూ శాసనసభలో ఎంతమంది ప్రతిపక్ష అవసరతను గుర్తించి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించమని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన శ్రీమతి విజయరామారావు మాటాడుతూ తాము పోటీలోనుంచి విరమించబోమని, తాము కోరకుండా వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోనదలచలేదని అన్నారు.

జనసంఘ అభ్యర్థి శ్రీమతి జూపూడి హైమావతికూడా మాట్లాడారు.

గుంటూరు 2 నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చేబ్రోలు హనుమయ్య తొన్నలగడ్డ తోషి ఆంధ్రప్రదేశ్ యన్. జి. వో. అసోసియేషన్ సంయుక్తకార్యదర్శులు శ్రీ డి. వెలుగొండయ్య మున్నగువారు ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు.

అనంతరం ఉద్యోగుల వ్యాయామయిన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించుట ద్వారా భవిష్యత్తులో జరుగనున్న ఆందోళనలను నివారించాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు టెలిగ్రాం పంపాడు.

ఉపాధ్యాయుల తరపున పిటి టీచర్సు గిల్డు సహాయ కార్యదర్శి శ్రీ విజ్ఞాన 1970 మార్చి సమ్మె ఒడంబడికలోని హామీలను ప్రభుత్వం అమలు జరపాలని కోరుతూ వివిధ కోర్కెలతో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

పంచదార కిలో ధర రు. 3 లు

కోటాలేని కారణంగా దరిశిలో బ్లాక్‌మార్కెట్

దరిశి, ఫిబ్రవరి 10

ఒంగోలు జిల్లాలో తాలూకా కేంద్రమైన పట్టణంలో డీలర్లకు కోటా యివ్వనందున వందదార వాడే ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు. జనవరి నుండి బ్లాక్ మార్కెట్‌లో కిలో రు. 3 లకుగాని దొరకటంలేదు.

దరిశి తాలూకాలో జనవరిలో రైతులు దాదులకు కోటాయిస్తామని చెప్పారు. దరిశి పట్టణంలో 7 గురు డీలర్లకు డీలర్‌కు 300 కిలోల చొప్పున మొత్తం 2100 కిలోలకు కార్డులు మాత్రం జారీచేశారు. కాని అమేరకు వందదార యివ్వక 700 కిలోలు మాత్రమే యిచ్చారు. అందువల్ల తొందరపడి తీసుకున్నవారికే దొరికింది. మిగిలిన వారికి గత నెలలో వందధార దొరకనేలేదు.

ఇక ఈ నెలలో కూడా మొత్తం 80 బస్తాలకోటాకూడా లేగడ రహీర్లారు 20బస్తాలకు పర్మిట్లుయిచ్చారు. మిగినవాటిలో కందుకూరు ఆర్. డి. ఓ. యిప్పటికి 51బస్తాల వందదార పట్టేటట్లు కోటా యిచ్చారు. దరిశి టౌనకు మాత్రం కోటాలు యివ్వలేదు తాలూకా కేంద్రమైన దరిశి పట్టణానికి కోటా లేకపోవడమేమిటో అర్థం కావటంలేదు.

అందువల్ల దరిశి పట్టణానికి కోటా యివ్వకపోవడంలో అంతర్యమేమిటో విదారించాల్సిందిగా కోరుతూ ప్రదుత్వానికి అర్జీలు కూడా వెళ్ళాయి.

హరిజనులపై భూస్వాముల అత్యాచారాలకు నిరసన

సామర్లకోట, ఫిబ్రవరి 7

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా చౌటపల్లిలో మానవత్వాన్ని విస్మరించి, హరిజనుల తలలు గొరిగి ఊరేగింపు జరిపిన భూస్వాముల దుర్మార్గం. స్థానిక యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు సామర్లకోట హరిజనవేటలో వివరించి దానికి పూర్తి నిరసన తెలిపారు.

నిండు చూలాలువల్ల జగ్గయ్యపేటడాక్టర్ అమానుష ప్రవర్తను ఖండించి దౌర్జన్యానికి గురైన బాధితులకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

నిర్బంధంగా వేసకమీ ఆపరేషన్లు

వీరులపాడు ప్రైమరి హెల్త్ సెంటర్‌లో

వీరులపాడు, ఫిబ్రవరి 10

కృష్ణాజిల్లా కంచికచర్ల పంచాయితీసమితి వీరులపాడు ప్రైమరిహెల్త్‌సెంటరుకు మందు కోసం వెళ్ళిన రోగులను వేసకమీ ఆపరేషన్లు చేయించుకుంటే గాని మందు లివ్వమని బెదరించి డాక్టర్లు నిర్బంధంగా ఆపరేషన్లు చేస్తున్నారు.

గతంలో చౌటపల్లి గ్రామానికి చెందిన హరిజనునికి బలవంతంగా ఆపరేషన్ చేశారు. మళ్ళీ జనవరి 29 న వీరులపాడు గ్రామ కాపరస్తులు దొడ్డిగాని కోటయ్య, అద్దంకి తిరపతయ్య అనే టి. బి. రోగులు మందులకోసం హాస్పిటల్‌కు వెళ్ళగా డ్యూటీలో వున్న డాక్టరు బెవర్లీ వేసక్టమీ ఆపరేషను చేయించుకుంటేనే మందు లిస్తానని, లేకపోతే రేపటి నుండి అన్నతికి రావద్దనిబెదిరించాడు. ఆ రోగులు గ్రామ సర్పంచ్‌కి చెప్పగా ఆయన వచ్చి డాక్టరు నడిగాడు. ఆయనతో కూడా "నేనేమీ నిర్బంధంగనైనా ఆపరేషన్‌లు చేయలేదు" అని సమాధానమిచ్చాడు. సర్పంచ్ అది తప్పని చెప్పుతుండగా కెండవ డాక్టరు రామారావు తమయిష్టం వచ్చినట్లు ఆపరేషన్లు చేస్తామని దురుసుగా మాట్లాడాడు.

ఈ విషయం జిల్లా వైద్యాధికారికి, పి. డి. హెచ్.కు తెలియజేశారు. కాని యింత వరకు వారినివివరాలడంలేదు, కనుకప్రభుత్వం వాడు వెంటనే విచారించి డాక్టర్లపై తగిన చర్య తీసుకోవాలని. రోగులను బెదరించకుండా మందు లిప్పించాలని గ్రామసర్పంచ్ శ్రీ వట్టికొండ నాగేశ్వరరావు కోరుతున్నారు.

పరిమితికి మించి షేర్ల కొనుగోలు

బొంబాయి, ఫిబ్రవరి 10

గోల్డెన్ టుబాకో కంపెనీ లిమిటెడ్ యీ నెల 8 వ తేదీన విడుదల చేసిన 15 లక్షల ఈక్విటీ షేర్ల కొనుగోలు పరిమితికి మించి జరిగింది. ఒక్కొక్క ఈక్విటీ షేరు ఖరీదు రు. 10/- లు మాత్రమే. అందుచేత ఫిబ్రవరి 8 వ తేదీతో ఈక్విటీ షేర్ల అమ్మకాలను నిలుపు చేయాలని కంపెనీ డైరెక్టర్లు నిర్ణయించారు.

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సంతాపం

కాడిపత్రి, ఫిబ్రవరి 10

కాడిపత్రి తాలూకా నగమూరు గ్రామ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ బట్టారంగన్న, ఇదే తాలూకా పుటూరు గ్రామ నివాసి శ్రీ కె. నారాయణరెడ్డి మృతి చెందినందుకు అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం సంతాప తీర్మానాలు చేసింది.

ఈ సమావేశం జనవరి 30 వ తేదీ జరిగింది.

శ్రీ బట్టా రంగన్న గత సంవత్సరంగా అనారోగ్యంగావుంటూ ఇటీవల దివంగతుడయ్యాడు. వీరు కాడిపత్రి తాలూకాలో కమ్యూనిస్టు పార్టీకి అండదండలు యిస్తూ ఆర్థికంగా తోడ్పడేవారు. ఇతర ప్రజాహిత కార్యక్రమాలకుకూడా వారు తోడ్పడేవారు.

శ్రీ కె. నారాయణరెడ్డి అవిభక్త కమ్యూనిస్టుపార్టీలో వుంటూ రైతురంగంలో పని చేసేవారు 1963 నుండి కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు కాకపోయినా కమ్యూనిస్టుపార్టీ ప్రచారం సాగించేవారు.

సోవియట్ యువజన సమాఖ్య ప్రతినిధివర్గ నాయకుడు గఫర్ జానోవ్ హైద్రాబాద్ సన్మానసభలో ప్రసంగిస్తున్న దృశ్యం

పోలీసుల సాయంతో ఎన్నికల ప్రచారం

ఖమ్మం సమితిలో పజలనుండి వేరుపడిన మార్క్సిస్టుల దౌర్భాగ్యస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, ఫిబ్రవరి 11

ఖమ్మం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం కూడా స్వయంగా చేసుకోలేనిస్థితికి చేరుకున్న మార్క్సిస్టుపార్టీవారు ఒకవైపు కమ్యూనిస్టు కార్యకర్తలను తప్పుడు కేసులలో యిరికించి, మరోవైపు ప్రజల్లో భయభ్రాంతులు కలిగించేందుకై రిజర్వుపోలీసులను వెంటబెట్టుకుని ప్రచారం చేసేందుకు దిగజారారు.

ఖమ్మం సమితిమండి ఉద్యోగం పొందిన మార్క్సిస్టు నాయకుడు శ్రీ రాయల వీరయ్య తాను పాలించిన సమితి ప్రాంతంలో నే అడుగిడలేని స్థితి తయారైంది. ముఖ్యంగా ఆయన స్వగ్రామమైన కొడుమూరు గ్రామంలో వసూలు చేసిన జరిమానాలను తిరిగి ప్రజలు లాక్కోవటం, మరికొన్ని అక్రమ వసూళ్ళు జరుగుట వలనూ ఆ గ్రామం వెళ్ళే స్థితిలేకుండా పోయింది. దాంతో ప్రేక్షకుగా ఎన్నికల ప్రచారం చేసుకొనే అవకాశం కూడా మార్క్సిస్టు పార్టీ కోల్పోయింది.

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను ఎలాగైనా కేసుల్లో యిరికించి జైళ్ళలో నిర్బంధించటం, కొట్టటమేకాక తిప్పించడంలాంటి దర్మలద్వారా తాము గ్రామాలలోకి రావాలని దుర్బుద్ధితో కొడుమాడు, వందనం గ్రామాలకు చెందిన 24 మంది కార్యకర్తలపై తప్పుడు రిపోర్టులిప్పించి రెండు కేసుల్లో యిరికించారు. కొంతమంది కార్యకర్తలను రిమాండ్ చేయించి దాన్ని అడుమాగా తీసుకొని మార్క్సిస్టు నాయకులు రాయల వీరయ్య, రావిళ్ళ సత్యనారాయణ తమ వెంట యితర ప్రాంతాలకు చెందిన 30 మంది కార్యకర్తలను కర్రలు, బరిశెలతో, వారి వెనక పోలీసు వ్యాన్‌తో రాత్రికి రాత్రి కొడుమూరు వచ్చారు.

ఆ రాత్రి పోలీసులు బజార్లలో కావలా పుండగానే చేతిదాండులు పేర్చి ప్రజల్లో భయోద్రాంతులు కలిగించారు.

తెల్లవారుజామే ఆ గ్రామంలోనే రాయల వీరయ్య యితర ప్రాంతాలనుండి తెచ్చిన కార్యకర్తలు బజార్లలో తిరుగుతుండగా పోలీసులు కొందరు వారికి లక్షణగావున్నారు.

మార్క్సిస్టుపార్టీవారు, వారి అనుచర పోలీసులను వెంటబెట్టుకుని చేస్తున్న ప్రదర్శన ప్రజల ఎమ్మార్యం ఏమీ చేయకోలేదు పైగా పోలీసులను వెంటబెట్టుకొని వచ్చిన వీర

రాష్ట్రంలో 31 మంది నామినేషన్ల తిరస్కృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 10

రాష్ట్రంలోని 287 శాసనసభా నియోజకవర్గాలకు దాఖలైన నామినేషన్ల స్క్రూటినీని పూర్తి అయింది. ఇంత వరకు అందిన వార్తల ప్రకారం దాఖలైన నామినేషన్లలో మొత్తం 31 తిరస్కరింపబడ్డాయి.

కాంగ్రెస్ టికెట్ దొరకనివారు దాదాపు 500 మంది ఇండిపెండెంట్లుగా నామినేషన్ దాఖలుచేశారు.

నామినేషన్లు దాఖలు చేసినవారిలో ఇంత వరకు అనుగు ఉపసంహరించుకున్నారు.

అదోనిలో కాంగ్రెస్ అధికారి అభ్యర్థిగా ఎవరూ లేరు. నామినేషను దాఖలు చేసిన 1989 మందిలో సగానికి పైగా అనగా 1061 మంది ఇండిపెండెంటు అభ్యర్థులున్నారు. వీరిలో సగంమంది కాంగ్రెస్ టికెట్ దొరకనందువల్ల ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు.

తెలంగాణా ప్రాంతంలో స్వతంత్రపార్టీ సిండికేట్ పార్టీలు ఎన్నికల రంగంలో లేవు.

ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ వాదులు తమ నామినేషను ఉప సంహరించుకుంటారని ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటి అధ్యక్షులు శ్రీ ఇమ్మాయిర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థులను వ్యతిరేకంగా పోటీచేసే కాంగ్రెస్ వాదులపై తీవ్రమైన చర్యతీసుకోవటం జరుగుతుందని రాష్ట్రంలో ఎన్నికల నవరాన్ని ప్రారంభిస్తూ నేడు యిక్కడ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు బహిరంగపరిచారు.

ఈ సభలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రణాళికా సమితి మాజీ అధ్యక్షులు డాక్టరు చెన్నారెడ్డి కేంద్ర మంత్రి కె. సి. పంత్‌లు ఎన్నికల వాగ్దానాలు చేశారు.

చార్మినార్ నియోజకవర్గ అభ్యర్థి మార్పు

చార్మినార్ నియోజకవర్గం నుండి పోటి చేయడానికి శ్రీ ఎం. ఎ. షకూర్‌కు బదులుగా శ్రీ హరిలాల్‌కి పార్టీ టికెట్ ఇవ్వడానికి నిర్ణయించినట్లు శ్రీ శంకర్ దయాళ్ శర్మ నేడు ఢిల్లీలో పత్రికలవారికి తెలియజేశారు.

పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

రాష్ట్ర శాసనసభకు గల 287 స్థానాలకు పోటీచేసేనిమిత్తం మొత్తం 1989 మందినామినేషనుదాఖలు చేశారు. ఇందులో ఇండిపెండెంట్లు 1061 మంది వున్నారు.

పోటీ చేస్తున్నపార్టీలు 14 కాంగ్రెస్ మొత్తం సీట్లకు పోటీ చేసాయని ప్రకటించింది. కాని ఆ రోజు నియోజకవర్గంలో దాని అభ్యర్థి లేడు కమ్యూనిస్టుపార్టి 81 సీట్లకు పోటీ చేస్తున్నది.

ఇండిపెండెంట్లు ముగ్గురివి కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నది. సిండికేట్ 15 సీట్లకు, మార్క్సిస్టుపార్టి 34 సీట్లకు, జనసంఘ్ 65 సీట్లకు సోషలిస్టుపార్టి 16 సీట్లకు, తెలంగాణా ప్రజాసమితి 40 సీట్లకు పోటీ చేస్తున్నాయి. ఇంకా డి. ఎం. కె. ముస్లింలీగ్, షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్, లేబర్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ, ప్రజాపార్టీ సత్యం ఈ నామినేషనుదాఖలు చేశారు.

ఎక్కువగా నియోజకవర్గం నుండి అత్యధిక నామినేషన్లు అనగా 17 వచ్చాయి. ఐదు నియోజక వర్గాలలో ముఖాముఖి పోటీ జరుగుతున్నది.

20 సంవత్సరాలుగా శాసన సభ్యులు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

ప్రస్తుత శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న వారిలో 7 గురు అభ్యర్థులు గత రెండు దశాబ్దాలుగా శాసన సభ్యులుగా వున్న వారే.

1952 నుంచి నేడు అదే నియోజకవర్గాల నుంచి ఎన్నికవుతూ వచ్చారు.

వీరిలో 4 గురు కాంగ్రెస్‌కు, ఒకరు కమ్యూనిస్టుపార్టికి, ఒకరు స్వతంత్రపార్టికి చెందినవారు, ఒకరు ఇండిపెండెంటు.

వీరు శ్రీయుతులు మాజీ మంత్రి యం. ఆర్. అప్పారావు, ప్రస్తుత మంత్రి సి. హెచ్. వి. సి. మూర్తిరాజు, జి. రాజారామ్ కె. రాజమల్లు (వీరంతా కాంగ్రెస్) లింగన్న (స్వతంత్ర) స్వర్ణ వేమయ్య (కమ్యూనిస్టు). వాడలాల గోపాలకృష్ణయ్య (ఇండి)

1952 నుంచి శాసనసభ్యులుగా వున్న మరో 6 గురు అభ్యర్థులు ఈ సారి పోటీ చేయటంలేదు.

విదేశాలతో సహకార ఒప్పందాల పనితీరు

బొంబాయి, ఫిబ్రవరి 10

గత కొంచె సంవత్సరాలుగా విదేశాలతో చేసుకున్న సహకార ఒప్పందాలు ఆశించిన మేరకు వరికాలను సాధించలేకపోవటం పట్ల అణుశక్తి కమిషన్ అధ్యక్షులు శ్రీ హెచ్. యన్. సేథ్నా నేడు విచారం వ్యక్తం చేశారు.

బోంబయిలో తయారు చేయబడిన ఎలక్ట్రానిక్ సామాగ్రి ప్రదర్శనను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఢాకా వద్ద విమాన ప్రమాదం

ఢాకా, ఫిబ్రవరి 10

బంగ్లాదేశ్ విమానసంస్థకుచెందినడకోటా విమానం నేడు ఢాకా విమానాశ్రయం వద్ద కూలిపోయింది.

విమానంలో గల ఐదుగురు సిబ్బంది చనిపోయారు.

విజయవాడలో కాఫీ హోటల్ రేటు పెంపుదల

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 10

విజయవాడ కాఫీ హోటల్స్ ఈరోజు నుండి వసూలుచేయదలచిన రేట్లు పెంచుతూ నోటీసులు అతికించి పెంచుతూ వస్తున్నాయి.

ఇడ్లీ, మినపట్టు, పెసరట్టు, గారె, ఇతర కారపునారకాలు రేట్లు ప్రతి 0.25 పైసలు కాగా, ఇప్పుడు 30 పైసలు అయినాయి.

ఎలహారాల రేట్లు పెంచడమే, నియ్యం, కందిపప్పు మినపప్పు లాంటి సరకుల ధరలు పెరగడం, ఎక్సైజ్ శుల్కం ప్రకారం వర్కర్లకు వేతనాలు పెంచడము కారణాలని విజయవాడ హోటల్ యజమానుల సంఘార్యులు శ్రీ కోగంటి బ్రహ్మయ్య పత్రికల వారికి తెలిపారు.

గత సంవత్సరం కాఫీ హోటల్ రేట్లు పెంపుదల విషయంలో విద్యార్థులు ఆందోళన జరపడం, అధికారుల జోక్యంతో రేట్లు తగ్గించడము విశాలాంధ్ర పాఠకులకు తెలిసింది.

పంజాబ్‌లో 329 నామినేషను

చండీఘర్, ఫిబ్రవరి 10

పంజాబ్ రాష్ట్రంలో ఇప్పటికి 329 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరు రోజు.

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్ అకాలీదళ్ అభ్యర్థిగా గిద్దర్‌బాహా, (పిరోజ్‌పూర్ జిల్లా) నియోజకవర్గానికి నామినేషన్ దాఖలు చేశారు.

మాజీ మంత్రులు శ్రీ ఆత్మాసింగ్, శ్రీకృష్ణజారీ, గుర్మీత్‌సింగ్‌లు కూడా నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మొహిందర్ సింగ్ గిద్దర్‌బాహా నియోజకవర్గానికి నామినేషన్ దాఖలు చేశారు.

విజయవాడ ట్రైనింగ్ సెంటరు విద్యార్థుల సమ్మె

విజయవాడ, ఫిబ్రవరి 10

విజయవాడ కో-ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటరు విద్యార్థులు నేటి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

విద్యార్థులకు స్టైపండ్ యివ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

1300 సీటుకు జనసంఘ్ పోటి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

వివిధ రాష్ట్రాల శాసన సభలకు జరుగనున్న ఎన్నికలలో తమ పార్టి 1300 సీట్లకు పోటీ చేస్తుందని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ వాజ్‌పాయ్ నేడిక్కడ చెప్పారు.

అన్ని రాష్ట్రాల కంటే మధ్యప్రదేశ్‌లో ఎక్కువ సీట్లకు జనసంఘ్ పోటీ చేస్తుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 296 సీట్లకు గాను జనసంఘ్ 288 సీట్లకు పోటీచేస్తుంది.

బిహార్‌లో 276 సీట్లకు రాజస్థాన్‌లో 140 మహారాష్ట్రలో 120 సీట్లకు తమ పార్టి పోటీ చేస్తుందని శ్రీ వాజ్‌పాయ్ తెలిపారు.

1967 జనరల్ ఎన్నికలలో జనసంఘ్ మొత్తం 1100 సీట్లకు పోటీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ 79, అస్సాం 4, ఢిల్లీ 6, గుజరాత్ 100, హర్యానా 35, హిమాచల్ ప్రదేశ్ 40, జమ్మూకాశ్మీర్ 35, మైసూరు 106 పంజాబ్ 40, ఎన్నికలు బెంగాల్ 12, మణిపూర్ 1, త్రిపుర 1, గోవాలో 7 సీటుకు జనసంఘ్ పోటీ చేస్తుంది.

తాము ఇటీవల ఎర్పాటుచేసిన మైనారిటీ, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అంతర్కలహాలతో సతమతమవుతూంటాయని శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

ఎన్నికలు బెంగాల్, పంజాబ్‌లలో జరిగే లోకసభ ఉప ఎన్నికలలో తమ పార్టి పోటీ చేస్తుందని ఆయన తెలిపారు.

బొగ్గుగని కప్పుకూలి ఇద్దరు కార్మికుల మృతి

— కొత్తగూడెంవద్ద

కొత్తగూడెం, ఫిబ్రవరి 11

కొత్తగూడెం వద్దనున్న గౌతమ ఖని బొగ్గుగనిలో పెద్ద ప్రమాదం జరిగిన ఫలితంగా ఇద్దరు కోల్ కట్టర్స్ మృతి చెందారు.

గనిలోని పైకప్పు కూలిన పరిణామం ఈ ప్రమాదం జరిగింది.

ఇద్దరు కొరికట్టర్లు శిలవేరి రాజమన్నాడి, కుంటా నాగయ్యలు అక్కడికక్కడే మృతి చెందారు.

శ్రీ చిలిగారపు ఆకిలు అనే కొరికట్టరు గాయపడ్డారు. ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అస్వస్థతతో చికిత్స పొందుతున్న మరొక కొరికట్టరు శ్రీ బుగ్గిం నరసయ్య పరిస్థితి క్షీణంగా ఉన్నది.

భద్రతా చర్యలు కొరవడి నందున గనులలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

సింగరేణి గనులలో 1971 లో ప్రమాదాలవలన మృతి చెందిన వారి సంఖ్య అంతకుముందు యేడాదికన్నా రెట్టింపు అయింది.

సింగరేణి కోలీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమరయ్య, వర్కర్స్ కమ్యూనిస్టు పార్టి కొత్తగూడెం కార్యదర్శి శ్రీ షేక్ ఇమామ్ మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

వర్కర్స్ యూనియన్ కేంద్ర సమితి మృతి చెందిన వారికి సంతాపం తెలియజేసింది.

కార్మికుల జీతభత్యాలు రక్షించవలసిందిగా, గనులలో తగిన భద్రతా చర్యలు తీసుకోవటం మొదలగు డిమాండ్లను ప్రభుత్వానికి, గనుల అధికారులను యూనియన్ కోరింది.

ప్రదేశ్ సాంస్కృతిక మహాసభలు ఏప్రియల్ 6 నుండి 9 వరకు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 11

ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక మహాసభలు ఏప్రియల్ 6, 7, 8, 9 తేదీల్లో విజయవాడ హనుమంతరాయుడు గంతాయిలో జరుగనున్నాయని ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్య తెలియజేశారు.

ఈ మహాసభల సందర్భంలో నాటకాలు, నాటికలు, ఏకపాత్ర, వ్యాసరచన, గేయ రచన, వక్తృత్వం, పిల్లల గేయ రచన పఠనం, లలిత సంగీతంలో పోటీలు నిర్వహింపబడతాయి.

పోటీలలో పాల్గొన దలచినవారు ఏప్రిల్ నెలాఖరు లోపల ఎంట్రీలను ఆహ్వాన సంఘం, ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక మహాసభ, రూం నెం. 11, కొత్తపేట, విజయవాడ-3. చిరునామాకు పంపుతూ, వివరాలు తెలుసుకొనవచ్చును.

కంకిపాడు టీచర్లకు రుణాలు ఇవ్వాలి

శ్రీ లక్ష్మణస్వామి విజ్ఞప్తి

కంకిపాడు, ఫిబ్రవరి 10

కంకిపాడు సమితి ఉపాధ్యాయులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కమ్యూనిస్టు నాయకులు శ్రీ మైనేని లక్ష్మణస్వామి నేడిక్కడ డిమాండ్ చేశారు.

కంకిపాడు సమితి ఉపాధ్యాయుల సహకార సంఘం రిజిస్టరయి ఎంతవత్సరం గడచిపోయింది. 125 మంది టీచర్లు రు. 100 నుండి రు 150 వరకూ నెలా ధనం చెల్లించారు. రుణాలు మంజూరు అవుతాయని ఎన్నికలప్పుడు ప్రభుత్వ అధికారులు ఆశలు పెట్టి తిప్పుతున్నారు. కాని సంవత్సర మయినా టీచర్లకు గోడు వినేవాడులేడు.

తక్షణ లక్ష్మణమే రుణాలు మంజూరు చేయాలని శ్రీ లక్ష్మణస్వామి కోరారు.

కేరళ విద్యుత్ శక్తి అభివృద్ధి పథకం మొదటిదశ వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభం అవుతుందని కేరళ విద్యుత్ శక్తి మంత్రి శ్రీ టి. వి. థామస్ నేడిక్కడ చెప్పారు.

భుట్టోతో చర్చల సమస్య లేదని ముజిబ్

ఢాకా, ఫిబ్రవరి 10

బంగ్లాదేశ్‌ను స్వతంత్ర దేశంగా పాకిస్తాన్ గుర్తించకపోతే భుట్టోతో చర్చలు జరిపే సమస్యే లేదని ప్రధాని ముజిబ్ స్పష్టీకరించాడు.

భారత సేనల ఉపసంహరణ జరిగితే ముజిబ్, భుట్టో చర్చలు తప్పకుండా బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తిస్తుందని వార్త గురించి అడుగగా ఒక అధికార ప్రతినిధి పైవిధంగా చెప్పాడు.

శాలోఫెన్ బాధానివారిణి మాత్రలు తో తలనొప్పి, ఫ్లూను వెంటనే నిలిపివేయండి! పంటినొప్పి, ఒళ్లునొప్పులని కూడా వెంటనే పోగొట్టండి!

బజారులోకి తాజాగా వచ్చిన శాలోఫెన్ మాత్రలలోని ఔషధాలు డాక్టర్లు సిఫార్సు చేసేవే!

శాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు.



ఇది అమృతాంజన్ లిమిటెడ్‌వారి తయారీంపే అని గుర్తు ఉంచుకోండి.

FDS AS 1662 TE

డాంగే ప్రభృతులు ఢాకా ఆగమనం

ఢాకా, ఫిబ్రవరి 10

బంగ్లాదేశ్‌లో ఆరు రోజులు పర్యటించే నిమిత్తం భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ ఎ. ఐ. టి. యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ ఎ డాంగే నాయకత్వాన ఏడుగురు సభ్యులు గల ఎ. ఐ. టి. యు. సి ప్రతినిధివర్గం నేడు యిక్కడికి చేరుకున్నది.

ఢాకా విమానాశ్రయంలో ప్రతినిధి వర్గానికి బంగ్లాదేశ్ ట్రేడ్ యూనియన్ సెంటర్ స్వాగతం చెప్పింది.

శ్రీ డాంగే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్, తదితర బంగ్లాదేశ్ నాయకులను కలుసుకుంటారు.

ఫిబ్రవరి 13, 14, తేదీలలో జరిగే బంగ్లాదేశ్ ట్రేడ్ యూనియన్ సెంటర్ మహాసభలో ఎ. ఐ. టి. యు. సి ప్రతినిధివర్గం పాల్గొంటుంది. ఈ ట్రేడ్ యూనియన్ బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన నడుస్తున్నది.

ఎ. ఐ. టి. యు. సి ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఇంద్రజిత్ గుప్తా అరుణ్ సేన్, హిరాలాల్ ముఖర్జీ, డాక్టర్ రజనీ సేన్ వున్నారు.

దాదాపు 78 లక్షల శరణార్థులు స్వదేశం చేరిక

కలకత్తా, ఫిబ్రవరి 10

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న మొత్తం బంగ్లా శరణార్థులలో ఇప్పటికి 17 లక్షల 79వేల మంది స్వదేశం చేరుకున్నారు.

ఇంకా 21 లక్షల 20 వేల మంది స్వదేశం చేరుకోవలసి వుంది.

పునరావాస మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు పై వివరాలు ప్రకటించారు.

ఆహారకార్పొరేషన్‌లో 6 నెలలపాటు సమ్మెలపై నిషేధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఎన్నికలు బెంగాల్, అస్సాం, బీహార్‌లలో ఆహార కార్పొరేషన్‌లో 6 నెలలపాటు సమ్మెలనిషేధిస్తూ ప్రభుత్వం తీర్పు చేసింది.

దేశరక్షణ నిబంధనల ప్రకారం ఈ తీర్పు ఉత్తర్వు జారీ చేశారు.

ఈ రాష్ట్రాలలో రేపే సమ్మె ప్రారంభం కానుంది. ప్రైవేటు స్టోరేజి ఏజెన్సీలను రద్దు చేయాలని బీహార్, పశ్చిమబెంగాల్ డిపోల నుండి కంట్రాక్టర్లను రద్దుచేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

జనవరి 9 వ తేదీనే సమ్మె నోటీసు ఇవ్వబడింది. అప్పుడే సంప్రదింపులు ప్రారంభమయినప్పటికి ఇంకా ఎట్టి ఒప్పందమూ జరగలేదు.

భారత సోవియట్ ఆర్థిక సహకార కమిషన్‌కు ఏర్పాట్లు

మాస్కో, ఫిబ్రవరి 10

భారత, సోవియట్ ఆర్థిక సహకారాన్ని సమన్వయం చేసి విస్తృతి పరిచేందుకు ఒక అంతర్ ప్రభుత్వ కమిషన్ ఏర్పాటుకు సన్నాహాలు చివరి దశకు వచ్చాయని అధికార వర్గాలు ఇక్కడి తెలిపాయి.

ఈ కమిషన్ నిర్మాణ సంబంధమైన వ్యవహారాల గురించి రెండు ప్రభుత్వాలూ ప్రస్తుతం చర్చిస్తున్నాయి.

గత సెప్టెంబరులో ప్రధాని శ్రీమతి గాంధీ మాస్కో వెళ్ళినపుడు ఈ కమిషన్ విషయమై అంగీకారం ఏర్పడింది. సహకార పథకాలలో జాప్యం జరగకుండా ఉన్నతాధికార ప్రతినిధులను ఈ కమిషన్‌లో రెండు ప్రభుత్వాలూ నియమిస్తాయి.

అలా చేస్తున్నారనే ఆశతో ఆయన ఈ నామినేషన్ వేశారు.

హోంశాఖ మంత్రి శ్రీ త్రివేది విషయమై కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఇంకా ప్రకటించలేదు. భండారి నియోజకవర్గానికి ఆయన విమానంలో వెళ్ళి నామినేషన్ వేశారు.

రాజస్థాన్

నలుగురు మంత్రులతోపాటు రాజస్థాన్ స్పీకర్ శ్రీ ఆదర్శ్ కూడా కాంగ్రెస్ నాయకత్వంపై తిరుగుబాటు చేసి ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేశారు.

బర్తుల్లాఖాన్ మంత్రివర్గంలో 10 మంది సభ్యులూ టికెట్లు పొందారు.

గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ సుఖాడియా మైనారిటీ గవర్నరయ్యారు.

సుఖాడియా మంత్రివర్గంలోని 9 మందికి టికెట్లు రాలేదు. ఇద్దరు స్వయంగా పోటీ నుండి విరమించుకున్నారు.

ఎన్నికలరంగంలో మంత్రులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

మాజీ ముఖ్యమంత్రులు అనేక మంది ఈసారి ఎన్నికల రంగంలో లేరు. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గాలలో అత్యధికులు ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

ఇటీవలివరకూ ముఖ్యమంత్రి పదవుల్లో ఉన్న బదుగురు ప్రముఖులు స్వతంత్రంగా పోటీనుండి విరమించుకున్నారు. వారు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి (ఆంధ్రప్రదేశ్) మోహన్‌లాల్ సుఖాడియా (రాజస్థాన్) పి. సి. మహాపాత్ర మోహన్ చౌదురీ (అస్సాం). వీరు ముగ్గురూ కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్ల మరుకువదలు వదిలిపెట్టారు. మిగతా ఇద్దరు శ్రీ హితేంద్ర దేశాయి (గుజరాత్), వీరేంద్రపాటిల్ (మైసూర్), ఆరుగురు రాష్ట్రాలలో రాష్ట్రపతిపాలన విధించక ముందు వారు ముఖ్యమంత్రులుగా వున్నారు.

ఎవరి పరిపాలన చేసిన అనంతరం పోటీలో నిలుచున్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామాచరణ్ శుక్లా మధ్యప్రదేశ్ ఒక్కరే పై రాష్ట్రాలలో దాదాపుంది మాజీ మంత్రులకు కాంగ్రెస్ టికెట్లు లభించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ బ్రహ్మానందరెడ్డి సన్నిహిత సహచరులకు నిలుగురికి టికెట్లు ఇవ్వలేదు.

మధ్యప్రదేశ్‌లో శ్రీ బక్లా మంత్రివర్గంలోని 13 మందికి, రాజస్థాన్‌లో శ్రీ సుఖాడియా మంత్రివర్గంలోని 10 మందికి టికెట్లు రాలేదు. అస్సాంలో మాజీ ముఖ్యమంత్రి. అయిన సహచరుడు శ్రీ కె. ఎ. త్రిపాఠీ స్వల్పధిక్కారానికి పోటీచేయడంలేదు. శ్రీ చౌదరి మంత్రివర్గంలో 10 మందికి టికెట్లు రాలేదు. వారిలో ఇద్దరు ప్రస్తుతం ఇండిపెండెంట్లుగా పోటీచేస్తున్నారు.

వివిధ రాష్ట్రాలలో దాదాపు 20 మంది మంత్రులకు టికెట్లు రాలేదు.

వివిధ రాష్ట్రాలలో పరిస్థితి గురించి పి. టి. ఐ. కార్యాలయానికి అందిన సమాచారం ఇలా ఉంది.

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మంత్రులందరికీ టికెట్లు ఇచ్చారు. శాసనసభలో సభ్యులైన మంత్రులకు మాత్రం టికెట్లు రాలేదు. అలాగే మంత్రి శ్రీ రామలింగారాజుకు మాత్రం టిక్కెట్టు వచ్చింది. (శాసనమండలిలో అయన పదవీకాలం త్వరలో ముగియనుంది.)

పోటీచేయని ప్రముఖులలో శ్రీయుతులు కె. బ్రహ్మానందరెడ్డి, పి. తిమ్మారెడ్డి, జి. సంజీవరెడ్డి, కె. విజయభాస్కర రెడ్డి, ఆర్. నారపరెడ్డి ఉన్నారు.

అస్సాం

శ్రీ చౌదురి మంత్రివర్గంలో టిక్కెట్లు నిరాకరించబడిన 10 మంది లో ఇద్దరు ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ సేన్హా, అయన మంత్రివర్గ సహచరులు నలుగురు పోటీ చేస్తున్నారు.

బిహార్

బిహార్‌లో పరిస్థితిమాత్రం ప్రత్యేకంగా ఉంది. అక్కడ ఏడుగురు మాజీ ముఖ్యమంత్రులూ రంగంలో ఉన్నారు.

వీరిలో కాంగ్రెస్ టికెట్ పై పోటీచేస్తున్నవారు శ్రీయుతులు డి. పి. సిన్హా, దరోగ ప్రసాద్‌రాయ్, మహామాయ ప్రసాద్‌సిన్హా, భోలా ఎల్నాథ్‌శాస్త్రి.

మిగిలిన మాజీ ముఖ్యమంత్రులలో శ్రీయుతులు కర్పూరీ ఠాకూర్, బి. పి. మండల్‌లు సోషలిస్టుపార్టీ టికెట్ పై పోటీ చేస్తున్నారు. శ్రీ హరిహరసింగ్ సిండికేట్ టికెట్ పై పోటీ చేస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కృష్ణవల్లభ సహాయ ఒక్కరే ప్రస్తుత రంగంలో లేరు.

ఏడుగురు మంత్రులకు టికెట్లు నిరాకరించబడ్డాయి వారిలో ఇద్దరు పార్టీని ధిక్కరించారు. ఇటీవల కాంగ్రెస్‌తో బి. కె. డి విలీనం అయిన తర్వాత కాంగ్రెస్‌లో చేరిన శ్రీ ఖండేలాల్‌సింగ్ ప్రస్తుతం సిండికేట్ టికెట్ పై పోటీచేస్తున్నారు. శ్రీ సత్యనారాయణ్ సిన్హా ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు.

గుజరాత్

హితేంద్రదేశాయ్ నాయకత్వాన ఉన్న సిండికేట్ ప్రభుత్వం రాజీనామా చేసిన అనంతరం కాంగ్రెస్‌లో చేరిన మాజీగురు ప్రముఖ మంత్రులు ఇప్పుడుతిరుగుబాటుదారులయ్యారు. వారు జైదీప్‌సింగ్‌జీ దారియా, అమూల్‌యాజ్ఞిక్, ధర్మేంద్రసింహ్‌జీ. వీరు ముగ్గురికీ కాంగ్రెస్ టికెట్లు లభించక పోవడంతో ఇండిపెండెంట్లుగా నామినేషన్ దాఖలు చేశారు.

హితేంద్రదేశాయ్ మంత్రివర్గంలో పి నలుగురు మంత్రులు, ఐదుగురు డిప్యూటీమంత్రులకు టికెట్లు రాలేదు. హితేంద్రభాయ్‌దాక్షిణ్యం తప్ప మిగతా ఎవరికీ టికెట్లు రాలేదు.

పార్లమెంటుకు జరిగిన మధ్యంతర ఎన్నికల సందర్భంగా సిండికేట్‌కు రాజీనామా ఇచ్చిన నలుగురుమాజీ మంత్రులకు టికెట్లు లభించాయి. వారు శ్రీయుతులు చిమన్ భాయ్ పటేల్, జశ్వంత్‌మెహతా, గోవర్ధనదాస్ దొక్‌వాలా మాధవలాల్ షా.

శ్రీ హితేంద్రదేశాయ్ ఇప్పుడు పోటీ చేయడం లేదు. ఆయన మంత్రివర్గ సభ్యులు ఎనుగురు కూడా రంగంలో లేరు.

కాశ్మీర్

జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో టికెట్ లభించిన మంత్రి భగత్ బజ్రాంగ్ ఒక్కడే.

ముఖ్యమంత్రి కాశీం ఎక్కడివరకు ఎన్నికయ్యే సూచన ఉంది.

మధ్యప్రదేశ్

1967 లో ఎస్. వి. డి. మంత్రివర్గం కూలిపోయినపుడు కాంగ్రెస్‌లో చేరిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్ ఇప్పుడు స్వయంగా రామ్‌పూర్ భగేలన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయితే ఆ సీటులో పోటీ చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది.

క్లాళి మంత్రివర్గంలో 13 మందికి టికెట్లు రాలేదు. అయితే శ్రీ శుక్లా మాత్రం ప్రస్తుతం పోటీ చేస్తున్నారు.

మహారాష్ట్ర

ఎనుగురు మహారాష్ట్ర మంత్రులకు టికెట్లు లభించలేదు.

వారిలో ఒకరైన ప్రభాకర్ మాత్రం గొండలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. తన టికెట్ గురించి మళ్ళీ ఆలోచిస్తానని శ్రీ రామలింగారాజు తెలిపారు.

బ్రహ్మానంద రెడ్డి నామినేషన్

హైదరాబాదు, ఫిబ్రవరి 10

ఇంగ్లండ్‌లో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 14 వ తేదీ సాయంకాలం 3.00 గంటల వరకు నిర్ణయించిన పెండ్లి తీసుకొన బడును.

2) పెండ్లు పాములపై కార్యాలయము ఎన్. యు. కాలములో ది 13-3-72 నుండి 15-3-72 వరకు మాత్రమే కొత్త నిబంధనలు ప్రకారము రిజిష్టరయిన ఏ. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు రు. 10.75 లక్షలకు గవర్నమెంటు (పెద్దలో III OR గుంటూరు ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఏ. డబ్ల్యు. డి (ఆర్ & బి) వారి దగ్గర చెల్లించి అప్లికేషన్‌తో ఆ తరువాత ది 10-3-72 వ తేదీ 5 గంటల లోపల యిచ్చినవారికి మాత్రమే యివ్వబడును.

3) పనుల వివరములు పెండ్లులో పాటు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము, వివరములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు కార్యాలయములో గాని. అసిస్టెంటు యింజనీరు కార్యాలయములోగాని. సెక్షన్ కార్యాలయములోగాని తెలుసుకొన వచ్చును.

(సం.) యస్ యన్. హుడా,

ఎగ్జిక్యూటివ్ యింజనీరు,

ఏ. డబ్ల్యు. డి. (ఆర్ & బి) గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనములశాఖ

చిట్ టెండరు నోటీసు

1972-73 వ సంవత్సరం గుంటూరు జిల్లాలో గవర్నమెంటు రహదార్లు మెయిన్ టెనెన్సు పనులకుగాను గుంటూరు డివిజన్ యెగ్జిక్యూటివ్ యింజనీరువారి కార్యాలయములో ది 16-3-72 వ తేదీ సాయంకాలము 3.00 గంటల వరకు నీర్ణయించిన పెండ్లు తీసుకొన బడును.

2) పెండ్లు పాములపై కార్యాలయము ఎన్. యు. కాలములో ది 13-3-72 నుండి 15-3-72 వరకు మాత్రమే కొత్త నిబంధనలు ప్రకారము రిజిష్టరయిన ఏ. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు రు. 10.75 లక్షలకు చెలానా గవర్నమెంటు (పెద్దలో III OR గుంటూరు ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఏ. డబ్ల్యు. డి (ఆర్ & బి) వారి దగ్గర చెల్లించి అప్లికేషన్‌తో ఆ తరువాత ది 10-3-72 వ తేదీ 5 గంటల లోపల యిచ్చినవారికి మాత్రమే యివ్వబడును.

3) పనుల వివరములు పెండ్లులో పాటు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము, వివరములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు కార్యాలయములోగాని. అసిస్టెంటు యింజనీరు కార్యాలయములోగాని. సెక్షన్ కార్యాలయములోగాని తెలుసుకొన వచ్చును.

(సం.) యస్ యన్. హుడా,

ఎగ్జిక్యూటివ్ యింజనీరు,

ఏ. డబ్ల్యు. డి. (ఆర్ & బి) గుంటూరు

టెండరు ప్రకటన

Roc. No. 33/72 Dated 10—2—72

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా కొండవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్ల పనులు చేయుటకు, మ



క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శించబడుతూన్నది

నేడు, రేపు రోజూ 3 ఆటలు

గుంటూరు — గుంట గ్రౌండ్స్‌లో

నేషనల్ సర్కస్ ఫోన్ : 20990

రోజూ 2 ఆటలు సా. 6.30. రా. 9.30 గం. లకు
ప్రతి శని, ఆదివారము మ్యాట్నీ 3 గంటలకు గలదు.



రేట్లు: డ్రెస్ సర్కిల్ రు. 5/- 1 వ క్లాసు రు. 3-50; 2 వ క్లాసు రు. 2-50; గ్యాలరీ: రు. 1-25
10 సంవత్సరాలు పిల్లలకు ఎక్స్‌ట్రాలకు వరుసగా రు. 3-50; 2-50; 1-50; 0-75

గమనిక: ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మొదటి రెండు వరుసలకు అడ్వాన్సుబుకింగ్ కలదు.

Suvarna

ముచ్చటైన అచ్చు పనులకు

★

స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్

★

మాచవరం - విజయవాడ-4

ఫోను నెం. 75302

ముఖ్య గమనిక

నేటినుండి విజయవాడ

శ్రీ సరస్వతిలో

మొనగాడొస్తున్నాడు

జాగ్రత్త

(పూర్తి ఈస్ట్‌మన్ కలరు చిత్రం)

—పూర్ణాలిటీస్.

నేడే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

నవీన్ నిశ్చల్ స్వీట్ గరత్ అనుపమ

ఇంటూరి నాటింబిన మళ్ళీ కథ మళ్ళీ

విజయవాడ - శ్రీనివాస
గుంటూరు - శ్రీవిజయలక్ష్మి
రాజమండ్రి - విజయ
కడప - శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్

ఓల్డ్ స్టూడియోస్

సంసార్ కలర్

SANSAR COLOR

నిర్మాత: మోహన్ సైగల్

సంగీతం: బప్పీలహరి

శ్రీ బాలాజీ రిలీజ్

SUMONT ADS

వేలం పాట

మండపేట మున్సిపాలిటీ

మండపేట మున్సిపాలిటీ మార్కెట్టులోను, షేడ్, గొర్రెల కబేళాలను 1972-73 వ సంవత్సరమునకు ఏలా వసూలు చేసుకొను హక్కును ది 14—3—72 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం గం॥ 2.00 లకు మున్సిపల్ కమిషనర్ వేగానే, వారికే అధికారము పొందినవారి వేగాని మున్సిపల్ ఆఫీసు వద్ద బహిరంగముగా వేలము వేయబడును. వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) బి. గురుపాదస్వామినాయుడు బి.ఎ.
కమిషనర్,
మండపేట మున్సిపాలిటీ.

చలనసమర్పితము శ్రీరమణచిత్రవారి

ఖుషీమ్మ & ఖుల్లాడు

రోజు రోజుకు
రోజు రోజుకు
రోజు రోజుకు
ప్రజాదరణ పెరుగుతోంది.

లక్ష్మీ ఫిలింస్

SUVARNA

Geetha

ఫిబ్రవరి 17 ఉదయం 10 గం॥ 20 ని॥ ఆటతో ప్రారంభం!

నవభారత్ మూవీస్

రైతుకుటుంబం



దర్శకత్వం: తాతినేని రామారావు నిర్మాతలు: పి.వి. సుబ్బారావు, పి.ఎస్. ప్రకాశరావు నిర్వహణ: ఎ. పూర్ణచంద్రరావు

లక్ష్మీ ఫిలింస్

LAKSHMI.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ విజయవాడ-4. R. No. 1138/57